17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 01 మే 2024 | పేజీలు 8

### అక్రమ మద్యం, ఓటర్లకు నగదు పంపిణీపై
## జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి ఫిర్యాదు చేయండి
*- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్*



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలు- 2024 ఎన్నికల ప్రవర్తన నియమావళి సంబంధించి నియమావళి ఉల్లంఘనలో భాగంగా చిత్తూరు జిల్లాలో ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వలు, బహుమతులు ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం ఉన్న యెడల జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కె.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో పని చేయడం జరుగుతున్నదని వీరికి ఫిర్యాదులు చేయ వచ్చునని సమాచారం అందించిన వారి వివరాలను రహస్యంగా ఉంచబడుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఫిర్యాదు శిక్షణ,డిప్యూటీ కలెక్టర్ చిత్తూరు ఫోన్ నెం :9603404789, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శేషగిరి ఫోన్ నెం:9849962578, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కిషోర్ 8019396602, డివిజనల్ పరిపాలన అధికారి ఫోన్ నెం:9491077011 పై ఫోన్ నెంబర్లకు సమాచారం అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## అవ్వ తాతల ప్రాణాలతో చెలగాటం వద్దు...
**- ఇంటి వద్ద నే పెన్షన్లు ఇవ్వాలి**
**- టీడీపీ నాయకుల డిమాండ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మే నెల ఒకటో తారీఖున ఇవ్వవలసిన పెన్షన్ ని ఇంటి వద్ద ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ అవ్వ తాతల ప్రాణాలతో చెలగాటమాడటం క్రూరమైన చర్యని, కేంద్ర ఎన్నికల కమీషన్ పెన్షన్‌ని వలంటీర్ల ద్వారా పంపిణీ చేయ వద్దని ఆదేశాలు జారీచేసింది కానీ ఇతర సిబ్బంది తో ఇంటి వద్ద కే పెన్షన్ ఇవ్వకూడదని ఎక్కడ ఆదేశాలు ఇవ్వలేదని అన్నారు. వైసిపి యొక్క కుట్ర కుతంత్రాల వలన, స్వార్థం వలన, గత నెల ఒకటో తేదీన పెన్షన్లు సచివాలయం వద్ద తీసుకోవాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేయడంతో వయోవృద్ధులు అ పెన్షన్ కోసం తీవ్రమైన ఎండలో పడిగాపులు కాసి 36 మంది ప్రాణాలు కోల్పోయారు. అవ్వ తాతలశవాలతో సవ రాజకీయం మొదలుపెట్టింది జగన్ సర్కార్ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది ,ద్వారా పెన్షన్ ఇంటింటికీ పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ బ్యాంకు ఖాతా లో జమ చేస్తామని మళ్లీ పట్టు పట్టడం దురదృష్టం గత నెల సచివాలయాల దగ్గర

మిగతా 2



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు



## రాజారెడ్డి నాటిన కలుపు మొక్క భూమన
- దొంగ ఓట్లతో కొడుకు గెలుపు కోసం తండ్రి కృషి - ప్రజాస్వామ్యంగా ఒక్క ఎన్నికల్లోనైనా భూమన గెలిచారా.?
- వైసీపీకి పోలీసులు, అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు ...
- రోడ్ల విస్తరణ, అభివృద్ధి పేరుతో రూ.వేల కోట్లు దోపిడీ - ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప సంస్కృతిని తీసుకువచ్చి దౌర్జన్యాలు, దోపిడీలు, భూకబ్జాలతో అక్రమార్జనకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన కరుణాకర్ రెడ్డి వైయస్ రాజారెడ్డి నాటిన కలుపు మొక్క అని విమర్శించారు. తనపై ఆరోపణలు చేస్తూ దెయ్యాలు వేదాల వల్లించినట్లు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన విమర్శలపై స్పందిస్తూ మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి అధికార ప్రతినిధులు భానుప్రకాష్‌రెడ్డి సామంచి శ్రీనివాసులు మాట్లాడారు. 2019లో సుగుణమ్మను ఏమార్చి గెలిచిన ఆమెను బెదిరించి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యావని, ఒక్కసారి అన్న ప్రజాస్వామ్యబద్ధంగా ఏ ఎన్నికలలో గెలిచావో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఎన్నికలలో 50 డివిజన్లో ఒక్క నామినేషన్ కూడా

మిగతా 2లో

### ప్రజాస్వామ్య ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొనడం
## ఎంతో గొప్ప అవకాశం
- జిల్లా ఎన్నికల యంత్రాంగం ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేపడుతున్న చర్యలు అభినందనీయం
- సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా
- ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం
- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి రెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య ఎన్నికల విధులు నిర్వహణలో పాల్గొనడం ఎంతో గొప్ప అవకాశమని, నిష్పాక్షిక పారదర్శక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్పి కృష్ణకాంత్ పటేల్ నిర్వహణకు అన్ని చర్యలు ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నారని ఎలాంటి హింసాత్మక, రీ పోల్ ఘటనలకు తావివ్వకుండా ఎన్నికల మార్గదర్శకాల మేరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని భారత ఎన్నికల కమిషన్ చే నియమించబడిన రాష్ట్ర ప్రత్యేక సాధారణ ఎన్నికల పరిశీలకులు రాంమోహన్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లాకు

మిగతా 2

## ప్రజా సంక్షేమమే జగన్ అజెండా
*- వైకాపా అభ్యర్థి మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి*

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమమే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అజెండాని వైకాపా అభ్యర్థి మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని 27 వార్డులో ఎన్నికల ప్రచార నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ దేవసేనమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యేగా మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని 27వార్డు పరిధిలోని ప్రచార నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా

మిగతా 2లో





## చెలగాటం వద్దు...

( మొదటిపేజీ తరువాయి...)

నిలబడి 36 మంది ప్రాణాలు కోల్పోగా, ఈనెల బ్యాంకుల వద్ద ఏటీఎంలో వద్ద నిలబడి ప్రాణాలు కోల్పోవల్సిన పరిస్థితి ఏర్పడబోతోంది, ఒకపక్క ఎండ తీవ్రంగా ఉంది, మరో పక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంత చెప్పినా, జగన్ మోహన్ రెడ్డి మూర?ంగా వ్యవహరిస్తున్నార న్నారు. వీటన్నిటికీ 30 రోజుల్లో ప్రజలు చరమ గీతం పాడబోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మే ల్కొని తక్షణం పెన్షన్‌ని ఇంటి వద్దకే ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్ క్రిస్టియన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి షబ్బీర్ భాష, ఐరాల మండల బీసీల అధ్యక్షులు దామోదరం,నియోజకవర్గం టిడిపి నాయకులు మురళి, తెలుగుదేశం పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగన్ అజెండా

( మొదటిపేజీ తరువాయి...)

సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. చైర్మన్ పొనక దేవసేనమ్మ, మాజీ కౌన్సిలర్ బాలబోయిన రమేష్, వార్డ్ ఇంచార్జ్ సురేష్, దాన శేఖర్,, ఈఇబోయిన కోటి, అనింగి నాగరాజు, జనార్ధన్ రెడ్డి, చెవూరు విజయ్ మోహన్ రెడ్డి,,నాసిన నాగులు, సుప్రియ రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, అల్తాఫ్, రఫీ, జయరామయ్య,నారాయణ రెడ్డి, ప్రశాంత్,, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ రుచులకు కిరాక్ అడ్రస్ హొటల్ విస్టా ఆర్చిడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండి జయచంద్రరాజు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్ర మైన శ్రీవారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి తిరుపతికి విచ్చేసి యాత్రికులకు, నగర ప్రజలకు సంప్ర దాయ పద్ధతిలో వంటలను అందించాలని హొటల్ విస్టా ఆర్చిడ్ ప్రారంభించామని ఎస్ బిఎస్ హెచ్ గ్రూప్ ఆఫ్ హొటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్. జయచంద్ర రాజు తెలిపారు. నగర పరిధిలోని రామానుజ కూడలిలో నూతనంగా ప్రారంభించిన హొటల్ విస్టా ఆర్చిడ్ మంగళవారం హొటల్ లో లభించే వంటకాల వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. చిన్నతనంలో మా అమ్మమ్మ వండిన వంటలను ప్రజలందరికీ పరిచయం చేస్తు అమ్మమ్మ వంటకు ప్రతిరూపంగా "రాజుగారి రుచులు" ప్రారంభించామన్నారు. ఆంధ్రుల సాంప్రదాయ వంటకాలకు మంచి ఆదరణ ఉన్న నేపథ్యంలో ఆంధ్ర, రాయలసీమ, గోదావరి రుచులను అందుబాటులో ఉంచామన్నారు. ఎంపిక చేసిన సుగంధ ద్రవ్యాలు, క్రమ పద్ధతిలో వినియో గించే మసాలాలు, శాఖాహారం, మాంసాహారం, సిపుడ్, తాళి భోజనం, రాజుగారి మీల్ తాళి ఇలా పలు రకాల భోజనం లభిస్తాయన్నారు. మా వంటకాలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యం లో రెండవ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసామన్నారు. భోజనం ప్రియులందరూ విచ్చేసి సాంప్రదాయ పద్ధతిలో తమ వంటకాలను ఆదరించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉంది : డిప్యూటీ సీఎం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం కట్టు బడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలం లోని కొల్ల గుంట పంచాయతీలో. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేసి కరపత్రాలను అందించారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తన కుమార్తె కృపా లక్ష్మి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ప్రతి కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దేనిని తెలిపారు. టిడిపి పాలకులు తప్పుడు వాగ్దానాలతో ముందుకు వస్తున్నారని ప్రజలు నమ్మవద్దని ఆమె ప్రజలకు తెలిపారు. ప్రచారానికి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి కి ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచి దివ్య గాంధీ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ధనంజయవర్మ చందు రాజు, మునికృష్ణ, సుబ్బారావు, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గోపి, వార్డు సభ్యులు గోపి, రవి రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని 18, 19, 20, వార్డులలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఏకాంబరం, టౌన్ ప్రెసిడెంట్ కే.ఎస్ మణి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పై రోజ్,ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన మేనిఫెస్టో కరపత్రాలనుప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిబి.వి.ఎం శివశంకర్ కు హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా చిత్తూరు జిల్లా ఎంపీ అభ్యర్థి జగపతిబాబుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజారెడ్డి నాటిన కలుపు మొక్క భూమన

( మొదటిపేజీ తరువాయి...)

వేయకుండా అడ్డుకొని అభ్యర్థులను ఇబ్బంది పెట్టారని, ఆ ఎన్నికలలో టిడిపి, జనసేన పోటీ చేసి ఉంటే గెలిచేవారు కాదని గుర్తు చేశారు. ఎంపీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గురుమూర్తి గెలుపు కోసం అధికరణ అడ్డం పెట్టుకొని గెలవలేదని ప్రశ్నించారు. ఈ ఐదు సంవత్సరాలలో ఒక్క ఎన్నికైన సజావుగా జరిగాయని గుండి పై చేయి వేసుకొని చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. గతంలో అంబేద్కర్ సాక్షిగా చిరంజీవిపై దాడి చేసి ఓటమిపాలైన విషయాన్ని గుర్తు చేశారు. చిత్తూరు నుంచి 25 మందిని తీసుకొచ్చామని, వారి ద్వారా నామినేషన్ వేసామని చెప్ప డం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. రాజంపేటకు చెందిన ఆలూరు శ్రీనివాసులు అనే వ్యక్తిని తీసుకువచ్చి నాకు పోటీగా నిలబెట్టిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. కడప నుంచి రౌడీలను గుండాలను తీసుకొచ్చి దాచుకున్నది ఎవరో ప్రజలకు తెలుసుఅని, కుట్ర రాజకీయాలకు భూమన నిదర్శనమని చెప్పారు. గత 40 సంవ త్సరాలగా తిరుపతిలో స్థానికులుగా ఉంటూ రాజకీయంగా వ్యాపా రంగా స్థిరపడ్డానని, చిత్తూరు జిల్లా నుంచి వలస వచ్చింది నేను కాదు కడప జిల్లా నుంచి వలస వచ్చింది భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబ మన్నారు. రౌడీ రాజకీయం చేస్తూ వైయస్ రాజారెడ్డి పేరుతో తిరుపతి లో భూకబ్జాలు దాడులు చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యే వెంకటరమణ కిడ్నాప్ చేశారని ప్రజలందరూ అడ్డుకున్నారన్నారు. టీటీడీ, కార్పొరేషన్ లో కమిషన్ తీసుకుని విషయాన్ని గుర్తు చేశారు. రోడ్లు విస్తరణ పేరుతో కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. గరుడు వాడని కమిషన్ కోసం ఆరు నెలలు నిలిపేసారని గుర్తు చేశారు. రాబో యేది ఎన్డీఏ ప్రభుత్వమేనని, టిడిఆర్ బాండ్లు లో తిన్న ప్రతి ఒక్క రూ పాయి కక్కిస్తామన్నారు. తిరుపతిలో ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసని, అరాచక శక్తులను తరిమికొట్టేందుకు సమ యం ఆసన్నమైంది అన్నారు. వైసిపి పోలీసులకు కొమ్ముకాస్తూ మమల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతం వారం రోజులుగా వైసిపి అడ్డుకుంటుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. వైసిపి దాడులపై ఎస్పీ కలెక్టర్ ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేశామని, ఇకపై తమ జోలికి వస్తే ఊరికినే లేదని హెచ్చరించారు. జరిగిన అన్ని ఎన్ని కలలో ప్రజాస్వామ్యంగా జరగలేదని, జరిగిన అన్ని ఎన్నికలలో అవ కతవకలు జరిగాయని, డివిజన్లో 200 మంది నామినేషన్లు వేశారని, ఎన్నికల విధులలో రాజ్యాంగబద్ధంగా నిర్వహించడం లేదని, అధికా రులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్నారు. టిటిడి ఛైర్మన్ గా ఉన్న భూమన వేంకటేశ్వరస్వామికి, తిరుపతి ప్రజలకు క్షమాపణ చెప్పా లన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూమన విరదీగుతున్నారని 15 రోజుల్లో అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. చిత్తూరు నుంచి ఒక్క రోడిని కూడా నేను తీసుకు రాలేదని, మాకు సంబంధించిన ఓటమి నాయకులు 1,50,000 మంది దాకా ఉన్నారని గుర్తు చేశారు. నేను నాన్ లోకల్ అని వైసీపీ నేతలు దుష్ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. తిరుపతిలో పదోలన్నీ భూముల కుటుంబంలోనే ఉన్నా యని, విద్యావంతురాలు డాక్టర్కు మేయర్ పదవి ఇచ్చి కుర్చీ లేకుండా చేశారని మండిపడ్డారు. భూమన కరుణాకర్ రెడ్డి అనే పేరు తల్లిదం డ్రులు ఎలా పెట్టాలో అర్థం కావడం లేదన్నారు. తిరుపతిలో రౌడీలు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. 257 బూతులలో కేంద్ర బలగాల తో ఎన్నికలు జరగాలన్నారు. తిరుపతిలో అరాచక చర్యలు వైసిపివి, రాజారెడ్డి మరో రూపం కరుణాకర్ రెడ్డి, తిరుపతిలో 35 ఓట్లు చేసిన ఘనుడు 34 ఏళ్ల అభినయ అన్నారు. తిరుమలలో తండ్రి తిరుపతిలో తనయుడు అన్ని విధాలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. అనుమతి ఉన్న ప్రచారాన్ని అధికారులు అడ్డుకుంటున్నారు. తిరుమల కొండపై చిన్న చిన్న వ్యాపారం బెదిరించి వారిని తమ వైపు తిప్పుకో లేదని ప్రశ్నించారు. ఇకపై రోజుకు ఒక ఐదు సంవత్సరాలలో మోసం పోయిన నష్టపోయిన కుటుంబాలను రోడ్డు మీదకు తీసుకొచ్చి భూమన బాధిత కుటుంబం ద్వారా వీళ్ళు చేసిన అరాచకలను తెరమీదకి తీసు కొస్తామని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు బిజీ కే యాదవ్, సుర సుధాకర్ రెడ్డి, వూకా విజయ్ కుమార్, పుష్పవతి యాదవ్, జనసేన నాయకులు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, ఆకేపాటీ సుభాషిని, బిజెపి నాయకులు వరప్రసాద్, పొన్నగంట భాస్కర్, అన్నా రామచంద్రయ్య, అన్నా సంధ్యా యాదవ్, కీర్తి, ఆనంద్ పాల్గొన్నారు.

## ఎంతో గొప్ప అవకాశం

( మొదటిపేజీ తరువాయి...)

భారత ఎన్నికల కమిషన్ నుండి ఆం.ప్ర రాష్ట్రానికి కేటాయించబడిన ప్రత్యేక సాధారణ పరిశీలకులు తిరుపతి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న చర్యలపై సన్నద్ధతపై 23- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు కే. జ్యోతి, కైలాస్ వాంఖడే, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొనడం ఎంతో గొప్ప అవకాశమని, నిష్పాక్షిక పారదర్శక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పి అన్ని రకాల చర్యలు ప్రణాళికా బద్ధంగా ఎలక్షన్ కమిషన్ టైం లైన్ మేరకు, నిబంధనల మేరకు చేపడుతున్నందుకు వారిని అభినందిస్తున్నాను అని అన్నారు. ఎలాంటి హింసాత్మక, రీ పోల్ ఘటనలకు తావివ్వకుండా ఎన్నికల మార్గదర్శకాల మేరకు డీఈఓ మొదలు బిఎల్వో దాకా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. సమస్యాత్మక, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి నుండి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా సమీక్షించుకుని తెలిపారు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్ తదితరాలు రవాణా, పంపిణీ జరగకుండా చెక్ పోస్టుల వద్ద తనిఖీలు, వివిధ తనిఖీ బృందాలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**జిల్లాలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్**

సమావేశంలో భాగంగా ముందుగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులకు వివరించారు. జిల్లాలో 18,12,980 మంది ఓటర్లు ఉన్నారని, అందులో మహిళలు 9,29,466 మంది కాగా పురుషులు 8,83,330 మంది ఉన్నారని, ట్రాన్స్ జెండర్ 184 మంది, పీడబ్ల్యుడి ఓటర్లు 24,596 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లు 862 మంది, మొదటిసారి ఓటు హక్కు కలిగిన వారు (18-19 సం.), 85 సం. లపైబడిన వారు 7924 మంది ఉన్నారని వివరించారు. జిల్లాలో 2130 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు 10 కలిపి మొత్తం 2140 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,పోలింగ్ స్థానాలు 1387 ఉన్నాయని అందులో 696 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 15 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు షేడ్, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలకు, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గానికి అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని తెలి పారు. ఆ మేరకు సిఈఓ కార్యాలయం, బెల్ ఇంజనీర్లతో సమన్వయ ము చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ పార్టీ 1 ం 5 ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. 7చోట్ల అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, 6 అంతర్ జిల్లాల చెక్ పోస్టులు, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 ఏర్పాటుతో, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద ఏర్పాటుతో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 16 నోడల్ ఆఫీసర్లను నియమిం చామని సంబంధిత అంశాలపై వారి విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. సీ-విజిల్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించామని వెల్లడించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ (డిజిసి) ఏర్పాటు చేశామని ప్రతి రోజు రెండు సార్లు కమిటీ సమావేశ మై సాధారణ పౌరుల వ్యాపారులకు సంబంధించిన నగదు సీజ్ అయి ఉంటే వాటి రికార్డులను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మేరకు పరిశీలించి సరిగా ఉంటే వారికి తిరిగి సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతోందని, ఇప్పటి వరకు డిజీసి నుండి 44 కేసులకు గాను రూ. 83.78 లక్షలు సీజ్ చేసిన మొత్తం నుండి 43 కేసులను పరిష్కరించి రూ. 82.89 లక్షలను సంబంధిత వ్యక్తులకు సదరు సీజ్ చేసిన మొత్తా న్ని అందజేశారన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు ధన రూ పేణా రూ.1.52 కోట్లు, మద్యం విలువ రూ. 51.97 లక్షలు అనీ, ఫ్రీబిలు, విలువైన లోహాలు వంటివి అన్నీ కలిపి వెరసి మొత్తం 19.65 కోట్ల విలువైన వాటిని సీజ్ చేశామని, ఈఎస్ఎంఎస్ నందు నమోదు చేశారన్నారు. వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు 24x7 క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాయని, నగదు తరలింపు, మద్యం రవాణాపై నిఘా ఉంచు తున్నాయన్నారు. 24లి7 పని చేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలం దిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన ప్పటి నుండి 774 కేసులు నమోదు చేయడం జరిగిందని వీటిలో 18 కేసులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరిగిందని, 10 కేసులపై చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగిందని మిగిలిన 600 కేసులు దర్యాప్తు లో ఉన్నాయని మరి కొన్ని రోజులలో వీటిని పూర్తి చేస్తామని తెలిపారు. వెపన్స్ కు సంబందించి 505 ఉంటే 503 డిపాజిట్ చేయించామని మిగిలిన రెండు లైసెన్సులు రద్దు చేసామని తెలిపారు. ఎన్నికలకు కేటాయించిన కేంద్ర బలగాలను అన్ని నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జెసి ధ్యాన చంద్ర హెచ్ఎం, మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.



ఆరణి శ్రీనివాసులు గెలుపునకు ప్రచారం చేస్తున్న ఎన్డీఏ నాయకులు

# ఆరణి గెలుపునకు కృషి చేయండి

## – ఎన్డీఏ కూటమి నాయకులు విస్తృత ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, రెవెన్యూ మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం, బిజెపి బలపరిచిన జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రజలందరూ అండగా నిలిచి గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్డీఏ కూటమి నేతలు అభ్యర్థించారు. మంగళవారం 34వ వార్డు ఇన్చార్జి మునిశేఖర్ రాయల్, పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో భవాని నగర్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు జి సురేష్ కుమార్, గుట్ట నాగరాజు వార్డు అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, ప్రకాష్, జనసేన వార్డు అధ్యక్షుడు బాలాజీ, గోపి, సోము టీడీపీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేయండి



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రాజేష్ నాయుడు శ్రీకాళహస్తి పట్టణం 4 వార్డులో భాస్కర్ పేట, బహుదూర్ పేట లలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు కష్టసుఖాలు తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకోసం శ్రీకాళహస్తి నియోజకవర్గ మార్పు కోసం గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా తోడుంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం స్థాపన కొరకు హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామ దేవత బంగారమ్మకు ప్రత్యేక పూజలు:** గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆట పాటలతో వైకాపా వినూత్న ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

**వెదురు కుప్పం, మేజర్‌న్యూస్:** ఆట పాటలతో వైసిపి అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి, మారేపల్లి పంచాయతీల్లో వైకాపా నాయకులు మంగళవారం వినూత్న ప్రచారం కొనసాగించారు. ఆటలు, పాటలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి అవలంబించిన సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ డప్పుల వాయిద్యాలతో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలను గురించి వివరించి కృపా లక్ష్మికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, గృహ సారుదుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యుడు తోకల మురళి రెడ్డి, వెదురుకుప్పం ఎంపీటీసీ రాధికా పురందరెడ్డి, వెదురు కుప్పం, మారేపల్లి మాజీ సర్పంచులు బత్తల చిరంజీవి రెడ్డి, పేట రమేష్ రెడ్డి, నాయకులు ఆనంద రెడ్డి, బోడి రెడ్డి, పరంధామ రెడ్డి, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లకి సచివాలయాలే ముద్దు–బ్యాంకులు వద్దు

## - ఇసి నిర్ణయంపై ఆందోళన..- పార్టీలకు బుద్ధి చెపుతాం



పాతచిత్రం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు ప్రభుత్వం అందించే సాయం పంపిణీపై నెలకొన్న గందరగోళం వారి పాలిట శాపంగా మారింది. సార్వత్రిక ఎన్నికల పేపథ్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో వాలంటీర్ల వ్యవస్థపై ఫిర్యాదులతో వారిని ఎన్నికలు పూర్తైయ్యే వరకు సంక్షేమ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని ఆదేశించారు. దీంతో గత నెల పింఛన్ల పంపిణీ గందరగోళం మధ్య సచివాలయాల వద్ద సిబ్బంది పంపిణీ చేశారు. అయితే తిరిగి ప్రతిపక్షాలు పింఛన్ల పంపిణీని ఇంటి వద్దకే చేర్చాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఎన్నికల సంఘం పింఛన్ల పంపిణీని డిబిటి విధానంలో అయినా వారికి చేర్చాలని సూచించింది. దీంతో ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విధానంలో ఆదార్ కార్డు జత చేయపడిన బ్యాంకు ఖాతాలకు పింఛను సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఖాతాలు లేని వారికి, నడవ లేని సమస్యాత్మకమైన వారికి ఇళ్ల వద్దే అందించే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అయితే ఇక్కడే వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తపాల, బ్యాంకుల ద్వార చెల్లింపులు ప్రయత్నాలు జరిగాయని పేర్కొంటున్నారు. అప్పట్లోనే ఈ విధానాల ద్వార లబ్దిదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కోవడం తెల్సిందే బ్యాంకుల వద్ద వృద్ధులు, వికలాంగులు పడిన అగచాట్లు, చీత్కారలు సభ్య సమాజం తల దించుకునే విధంగా ఉండేది. ఈ తరుణంలో రాష్ట్రంలో మారిన ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ ఈ సమస్యలకు పరిష్కారం చూపింది. నెల మొదటి రెండు రోజుల్లోనే వాలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి అవ్వ, తాతలతోపాటు, దివ్యాంగులు, వితంతవులు ఇతరులకు ఫింఛన్లు పంపిణీ చేసి వారి అవస్థలకు చెక్ పెట్టారు. ఐదు సంవత్సరాలు వాలంటీర్ వ్యవస్థతో సజావుగా సాగుతున్న పంపిణీ ప్రతిపక్షాల ఫిర్యాదుతో ఒడి దుడుకులకు లోనైంది. ఏప్రిల్ నెలలో చెఓటు చేసుకున్న సంఘటనలతో మే నెల పింఛన్ల పంపిణీని బ్యాంకుల ద్వార చేపట్టాలన్న నిర్ణయంపై లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు సిబ్బంది బ్యాంకు ఖాతాదారుల పట్ల వ్యరించే తీరు అందరికీ తెల్సిందేనని పేర్కొంటున్నారు. పొదుపు మహిళలు తమ నగదు తీసుకునేందుకు కూడ గంటలు గంటలు అవస్థలు పడుతుంటారని పేర్కొంటున్నారు. దీనికితోడు బ్యాంకు శాఖలు గ్రామలకు దూరంగా కూడలి సమూహంగా ఉన్న చోట్ల ఉంటాయని అక్కడకు వెళ్లి తీసుకోవడం వ్యయ ప్రయాసలకు కారణం అవుతుందని పేర్కొంటున్నారు. అధికారులు ఇప్టపికైనా అవ్వ, తాతలతోపాటు దివ్యాంగులు, వితంతు పింఛన్ల పంపిణీని గత నెలలో మాదిరే సచివాలయాల వద్ద ఏర్పాటుకు చర్యలు తీసుకోవల్సి ఉంది.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి - బియ్యపు వాణి రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గం సిద్ధంగా ఉన్నారని వైసీపీ మహిళా నేత బియ్యపు వాణిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం, 10వ వార్డులో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. బియ్యపు శ్రీవాణి రెడ్డికి ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మిద్దెల హరి మరియు 10 వవార్డు నాయకులు పుట్ట హరనాథ్ , పుట్ట లీలావతి, బాలిశెట్టి నరసింహులు, సుందర రామి రెడ్డి, అయూబ్, వల్లెమ్మ, మనుబొటి నాగరాజ, రాజేంద్ర, శ్రీహరి, పరమేశ్వరయ్య, పత్తి దాము, బాలాజీ, సలీం, ముకుంటి గంగాధరం, బాలిశెట్టి విజయ శేఖర్, ముకుంటి కామయ్యా, టి బత్తయ్య మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి,లక్కమనేని శ్రీకృష్ణ, ఆర్కాడు శేఖర్,కంఠ ఉదయ్, కోలూరు హరి నాయుడు, కలివేల కిరణ్, పాలమంగలం రవి, నాగరాజు, శ్రీనివాసులు, విజయ కుమార్ రెడ్డి, అస్లాం అరీఫ్, గరికపాటి చంద్ర, ప్రమీలమ్మ, దీపిక, సునీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ జయంతి వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు 115వ జయంతి వేడుకలు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో చిత్తూరు పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు కేక్ కట్ చేసి శ్రీ శ్రీ గారు కళలు,సాహిత్య రంగాల్లో వారు చేసిన కృషిని కొనియాడారు. ఇందులో శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కరణం శివప్రసాద్ కార్యవర్గ సభ్యులు పురుషోత్తం, వెంకటేష్, కుమరేశన్, విమల, గణేష్, వేమయ్య, గోవిందరాజులు, మాధురి, చిన్నారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అన్ని విధాల రాష్ట్రాభివృద్ధి : టీడీపీ అభ్యర్థి థామస్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చంద్రబాబుతోనే రాష్ట్ర అన్ని విధాల అబివృద్ధి జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాదవ్ అన్నారు. మండలంలోని ఎల్.ఆర్.పేట పంచాయతీ మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మన ఇంటికి మన థామస్ కార్యక్రమం చేస్తూ తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన వివరాలు తెలియచేస్తూ సైకిల్ గుర్తుపై మీ అమూల్య మైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గంగాధర నెల్లూరు నియోజక వర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ విఎం థామస్‌ని గెలిపించాలని టీడీపీ మండల అధ్యక్షులు చెంగలరాయ్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్య తీరుస్తారని, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారు, పెన్షన్ రూ.4000 ఇవ్వడం, వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్ధన రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు రవి యాదవ్. జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.సందాని,భద్ర రాజు, లక్ష్మణ రాజు, కుమార్ స్వామి రాజు, గంగమ్మ, వేలాయుధమ్, పట్టాభి రాజు, లోకా యాదవ్,సూర్య నారాయణ రెడ్డి, కేశవులు,శేఖర్ యాదవ్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంకో ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు : నెలవల

- వేలూరు ఆధ్వర్యంలో టీడీపీ ముమ్మర ప్రచారం
- శిరసనంబేడు, చావాలి, పాలచ్చురులో ప్రచారం
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న నెలవల
- అభ్యర్థి విజయ్‌శ్రీకి అపూర్వ స్వాగతం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డికి రానున్న ఎన్నిక ల్లో ఇంకో ఛాన్స్ ఇస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మేస్తాడని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇం చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.సార్వాత్రిక ఎన్ని కల ప్రచారంలో భాగంగా మండలంలోని శిరసనంబేడు పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో, చావాలి పంచాయతీ నందు స్థానిక టీడీపి నాయకులు సిద్ద లయ్య నాయుడు ఆధ్వర్యంలో, పాలచ్చురు పంచాయతీ నందు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టీడీపి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. సూళ్లూరుపేట నియోజక వర్గం నుండి ఎన్.డి.ఏ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న నెలవల విజయ్ శ్రీకి ప్రతి పంచాయతీ నందు బాణా సంచా కాల్చి, పెద్ద పెద్ద డప్పులతో, కర్పూర హరతుల తో ఘనమైన స్వాగతం పలికారు. ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రములోని యువత, రైతు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు బాగుపడాలి అంటే బాబు అధికారంలోకి రావాలని తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ను నమ్మించి మోసం చేసారని, మద్యపాన నిషేధ ం చేస్తానని చెప్పి ఆ మద్యంతో వచ్చిన ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపారని వారు మండిపడ్డారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, మహిళా నాయకురాలు గూడూరు ప్రభావతమ్మ,టీడీపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, పేరం మధు నాయుడు, వట్టి కుండల శేఖర్ నాయుడు, దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, కందమూడి శివకుమార్, దామెర ప్రసాద్ నాయు డు, నాయకులు నూతలపాటి ప్రసాద్ నాయుడు, వేలూ రు రమణయ్య,తాళ్ల యుగంధర్ గౌడ్, హరి నాయుడు, పునబాక పోలయ్య, నరేంద్ర యాదవ్, ఉదయ్ నాయు డు, నరేంద్ర, మేకపిల్ల వెంకటేష్, ముని లిపేటి బాలాజీ, ఆరూరు సుబ్రహ్మణ్యం, మారబత్తిన గురవ య్య, పుల్లూరు గురువారెడ్డి, మునికుమార్, కలపాటి సురేష్ బిజెపి మండల అధ్యక్షులు గోగుతొట్టి మురళి టీడీపి కార్యకర్తలు, జనసేన సైనికులు పాల్గొన్నారు.

## మొగిలి పంచాయతీలో గడపగడపకు వైకాపా



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి సచివాలయ పరిధిలో వినాయకపురం. మొగిలీ, మిట్టూరు మొగిలి గాండ్లపల్లి.వీటికి సంబంధించిన ఎస్సీ కాలనీలలో బంగారుపాలెం మండల వైయస్ఆర్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామస్తులు మహిళలు తెలిపారు. అలాగే నవరత్నాల కార్యక్రమం మాకెంతో ఉపయోగపడిందని గ్రామస్తులు తెలియజేశారు. మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంచంద్రారెడ్డి.రాష్ట్ర పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్,జడ్పిటిసి సోమశేఖర్,ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి,నాయకులు ప్రవీణ్ రెడ్డి,శరత్ రెడ్డి,దత్తాత్రేయరెడ్డి,పాలక్షిరెడ్డి, అరుణామల్ రెడ్డి,ఏపీ సాహిత్య అకాడమీ డైరెక్టర్ హిమబిందు,బి సి నాయకులు దొరస్వామి, సుబ్రహ్మణ్యం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు,జిల్లా యువత ఉపాధ్యక్షులు, మహేంద్ర. మంజు,మనోహరి చంద్రశేఖర్ రెడ్డి మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర,వైస్ సర్పంచి అమ్ములు కృష్ణమూర్తి, త్యాగరాజులు మునేంద్ర, బాలాజీ, స్టూడెంట్ విభాగా నాయకుడు శైలేష్ బంగారుపాళ్యం ఉపసర్పంచ్ కామరాజు, రఘు, రాగిమానుపెంట గోవిందస్వామి, ఎం.వి.గిరి ఉపసర్పంచ్ కుమారస్వామి, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర,రఘుపతి రాజు, ముబారక్, కిరణ్, జగదీష్ తదితర మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుచి వాహనంపై ఊరేగిన వేణుగోపాలస్వామి



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి. శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణ మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.30 గంటల మధ్యలో స్నాపన తిరుమంజనం, పాలు,పెరుగు, తేనే, హరితహారం చంద న కూడిన తిరుమంజనం నిర్వహించారు. 4.30 నుండి 5:30 వరకు స్వామివారికి ఆస్థానం, 5.30 నుండి 7:30 ఉత్సవముత్తు లను సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి తీర్చుకున్నార. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పార్థసారథి, ఆలయ అధికారి కుమార్, ప్రధాన అర్చకులు, దాశరధి, గోపాల్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి - బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి వలసల ప్రారంభం కావడం జరిగింది. మంగళవారం శ్రీకాళహస్తి రూరల్ మండలం వేడాం పంచాయతీ నుంచి 100 మంది టీడీపీలో చేరడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగు దేశం పార్టీలో చేరిన వారు కామినేటి బాలసుబ్రమణ్యం, సుధాకర్, సుబ్రహ్మణ్యం, వార్డు మెంబెర్ చిన్నారామ య్య, అబ్బిర్, శివకుమార్, సునీల్, గోవర్ధన్, ప్రవీణ్, గుణలు ఉన్నారు. తొట్టంబేడు మండలం, పెద్ద కనపర్తి నుంచి పల్లమాల సురేష్ 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు.



## పదిలో 4వ ర్యాంకర్‌కు సన్మానం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో (శ్రీకాళహస్తి మున్సిపల్ హైస్కూల్) చదవి 596/600 మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానంలో - ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానం సాధించిన లక్ష్మిప్రియా యాదవ్‌ను రాష్ట్ర ఓబిసి పోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ సన్మానించడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలో చదివి 596 మార్కులు సాధించడం చాలా గొప్ప విష యమని తెలిపారు. ఇటువంటి చదువుల తల్లిలను ప్రోత్సహిం చాలని చెప్పారు. పాఠశాలకి కాకుండా తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొని వచ్చిన లక్ష్మీ ప్రియ యాదవ్ను ఆశీర్వ దించారు. భవి ష్యత్తులో ఆమెకు చదు వులో ఎలాంటి అవసరమైన తన సంప్రదించాలని రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ సుధా యాదవ్ తెలిపారు.



# మోహిత్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం

- ప్రజారంజక పాలన సీఎం జగనన్నతోనే సాధ్యం
- చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి
- భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం.. భారీ గజ మాలలతో సత్కారం
- పంచాయతీలో రూ.20.18 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యమని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచా యతీలో మన ఊరికి మన మోహిత్ కార్యక్రమం నిర్వ హించారు. పంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టి న ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా సత్రంకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వైసిపి శ్రేణులు, యువత ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్రం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఆద్య ంతం ఉత్సాహ భరితంగా సాగింది. మోహిత్ రెడ్డి కూడా బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహం నింపారు. బైక్ ర్యాలీ ముందు భాగంలో జగనన్న పాటలతో పార్టీ ప్రచార రథం ముందు సాగుతుండగా.. మా నమ్మకం నువ్వే జగన్.. మేం నమ్ముతాం నిన్నే జగన్.. అంటూ యువత కేరింతలతో హోరెత్తించారు. బొప్పారాజు పల్లిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి క్రేన్ సాయంతో పార్టీ రంగులతో కూడిన భారీ గజమాలతో సత్కరించారు.. నెమళ్ళ గుంట పల్లిలో కూడా భారీ పూలమాల వేశారు. బైక్ ర్యాలీ సత్రం నుంచి బొప్పారాజు పల్లి, నూతి గుంట పల్లి, వీరమాకుల పల్లి, అనుప్పల్లి, రేఖల చేను, ఉప్పలి వంక, గోకులాపురం వరకు బైక్ ర్యాలీ భారీ ఊరేగిం పుగా సాగింది. పంచాయతీలో ఇంటింట ప్రచారం నిర్వ హించిన మోహిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రం అందజేశారు. అనుప్పల్లిలో పబ్లిక్ మీటింగ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చెవి రెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ..మంచి చేసిన ప్రభుత్వా న్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు మెచ్చే పాలన కొనసాగాలంటే సీఎం జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జగనన్నకు ఓటేస్తే పింఛన్ తో పాటు సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీకి ఓటేస్తే సంక్షేమానికి చేటన్నారు. పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, లబ్ధిదారులు క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంటుం దన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచన చేసి మంచి ప్రభు త్వాన్ని ఎన్నుకునే సమయంలో బాధ్యతగా ఓటు వేయా లని కోరారు. ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను చేరవే సిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని కొనియా డారు. అధికారం కోసం మోసపూరిత హామీలు ఇస్తున్నా రని, ప్రజలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. అంకితభావంతో ఎమ్మెల్యేగా నా తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను అంకిత భావంతో కొనసాగిస్తానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. నా ప్రజలే.. నా కుటుంబం.. కష్ట మొచ్చినా, ఆపదలో ఉన్నా.. అందుబాటులో ఉంటా ను.. అండగా నిలుస్తానంటూ భరోసా కల్పించారు. కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పరితపించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశయ సాధనకు నా బాధ్యతగా కృషి చేస్తానన్నా రు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో మా నాన్నను ఆదరించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నేను కూడా ప్రజా సేవకు సంకల్పిస్తానని స్పష్టం చేశా రు. నా తండ్రి బాటలో పయనిస్తా.. ప్రియమైన నా ప్రజలు కోసం మనసా, వాచా, కర్మణా ఆ ఆజన్మాంతం రుణపడి ఉంటాను అని వెల్లడించారు. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. అభివృద్ధి పనులు చేపట్టడంలో ఎక్క డా రాజీకి పోలేదన్నారు. 95 అభివృద్ధి పనులను రూ.20.18 కోట్లు ఖర్చు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ దామో దర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, చిట్టిబాబు, భాస్కర్ రెడ్డి, సర్పంచులు గోవర్ధన్, మురగయ్య, గణ పతి రెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, అనుప్పల్లి పంచా యతీ కన్వీనర్ సతీష్, వైఎస్ఆర్సిపి నాయకులు దేవ రాజు రెడ్డి, నిరంజన్ రెడ్డి, మోహన్, శంకర్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, నరహరి, మురళి, సాంబయ్య, ఇరగామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్ర, సాంబశివారెడ్డి, సిద్ధారెడ్డి, రూప సుందర్ రెడ్డి, హరి, బాబురెడ్డి, మార్కండేయ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దొరస్వామి రెడ్డిలు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి మేనిఫెస్టో అదుర్స్

- టీడీపీ అధికారంలోకి రావడం లాంఛనమే
- నెరబైలు,చింతగంట,కమలయ్య గారి పల్లి, ఎర్రవారి పాలెం పంచాయతీలలో పర్యటన
- పల్లెనిద్ర కార్యక్రమంలో పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నేటి అవసరాలు తీరుస్తాం–రేపటి ఆకాంక్షలు నెరవేరుస్తాం అంటూ టీడీపీ, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టోను రూపొందించారు. సమాజంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం మరిన్ని కొత్త పథకాలను ఎన్డీఏ కూటమి ఈ రోజు ప్రకటించిందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎర్రావారిపాళెం మండలంలో పర్యటించారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఇవాళ పూర్తి స్థాయి మేనిఫెస్టో ప్రకటించిందఅన్నారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు (2024 ఏప్రిల్ నుంచే వర్తింపు) ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు, బీసీలకు 50 ఏళ్లకే రూ.4వేలు పింఛను, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల చొప్పున భృతి, తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం, వాలంటీర్ల గౌరవవేతనం రూ.10 వేలకు పెంపు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణం, ఇసుక ఉచితం.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, భూ హక్కు చట్టం రద్దు.. కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ, చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200.. మర మగ్గాలుంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పెళ్లి కానుక కింద రూ.లక్ష అందజేత.. విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, పండుగ కానుకలు మళ్లీ ప్రారంభం.. నాణ్యతలేని మద్యాన్ని అరికట్టి, ధరల నియంత్రణ, ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పథకాల పునరుద్ధరణ, చేనేతలకు ప్రత్యేక విధానాలు, పథకాలు, ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయం.. 217 జీవో రద్దుకు హామీ.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం, స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, ఆడపిల్లల విద్యకోసం 'కలలకు రెక్కలు పథకం' ప్రారంభం, ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ, ఎన్డీఏ తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు, ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి, సరైన పరిష్కార మార్గం, ఔట్‌సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం, కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు, ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు, అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం, ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం, దోబీ



ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు, వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు, జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో కూడా నిర్ణయం, మంచి చేస్తామని హామీ, న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ కింద రూ.10వేలు, లా అండ్ ఆర్డర్ విషయంలో సరైన నిర్ణయాలు, రాజధానిగా అమరావతి కొనసాగింపు, ప్రతి మండలంలో జనరిక్ మందుల దుకాణాలు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా, అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు, విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తాం, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల పథకాలు అద్భుతమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఇక లాభనమే అని పులివర్తి నాని అన్నారు. ప్రతి పథకం అర్హులకు చేరేందుకు నా కృషి చేస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గంలో పులిచెర్ల మండలంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టడం జరిగింది. మంగళవారము మండల పరిధిలోని బోడి రెడ్డి గారి పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను తీసుకొని వెళ్లి ప్రతి ఇంటికి అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం జరిగిందని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి చల్లా బాబు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని కులాల వారు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఉమ్మడి ఎన్నికల హామీలను నెరవేర్చుటం జరుగుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో టిడిపి నాయకులు భాస్కర్, మోహన్, బాబు నాయుడు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్మీ ప్రియ యాదవ్‌కి అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించి నాలుగో ర్యాంక్ సాధించిన లక్ష్మీ ప్రియా యాదవ్‌ను తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అభినదించారు. శ్రీకాళహస్తికి చెందిన లక్ష్మిప్రియాయాదవ్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివింది. 600వందల మార్కులకు 596 మార్కులు సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానాన్నిదక్కించుకుంది. బాగా చదువుకుని ఉన్నత స్థానంలో నిలవాలని లక్ష్మీ ప్రియ యాదవ్‌ను సత్కరించి ఆశీర్వదించారు.



### ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగాలంటే

## వైకాపా ప్రభుత్వం రావాలి

- అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా16,17వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ముస్లింలు గుర్తించి ఆరోజుల నె నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఆ రిజర్వేషన్ కారణంగా ఈరోజు ముస్లింలు ఉన్నత విద్య డాక్టర్లు, లాయర్లుగా, ఇంజనీరింగ్, లెక్చరర్‌గా, రాజకీయంగా, వెళుతున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ యొక్క రిజర్వేషన్ కూడా కొనసాగిస్తున్నారు. ఆ రిజర్వేషన్ కొనసాగాలి అంటే ముస్లింలు పొందుతున్న పథకాలు కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన విధంగా కోరారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ముస్లింలకు మేనమామ లాగా ప్రతి ముస్లింలు కుటుంబానికి మేనమామ సాగ్యం నీ ప్రతి కుటుంబానికి అందజేస్తున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి శ్రీకాళహస్తి శాసన సభ్యులుగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ సిరాజ్ బాషా, గోర, ఫజల్, మీర్జా సాయిబ్, షఫీ, ఎంఐఎం అధ్యక్షుడు నజీర్, జుమ్మేషా, కొండూరు నరసింహులు, పగడాల రాజు, పీఎం చంద్ర,కంట ఉదయ్ కుమార్,ఉత్తరాది శ్రవణ్ కుమార్,, మగరాల గణేష్, లీల కుమార్, కొల్లూరు హరినాథ్ నాయుడు,ఎంఆర్ మురళి యాదవ్, పుట్టం రాజా, గరికిపాటి చంద్ర, పెరుమాళ్, మాధవయ్య, శంకర్,బాబు, గఫూర్,ఆశ కిరణ్, పులి రామచంద్ర, పసలు కుమారస్వామి, గిరి ప్రసాద్ గౌడ్,రిజ్వాన్, చింతామణి పాండు, శివ యాదవ్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, చింతామణి యానాదయ్య, వేలూరు రమేష్, వెంకటసుబ్బయ్య, షాకీర్,మిర్జావలి,బుగ్గ హరి,అస్లాం, సుబ్రమణ్యం, బాహుబలి మోహన్, జయ, గౌస్, జయశంకర్,ఇదే తుల, మాలతి, సుమతమ్మ, చిన్న, సుధీర్, ఈశ్వర్ సాయి, ప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.



# మూడు రాజధానులని ప్రజలకు మూడు నామాలు

**మాజీ మంత్రి సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రజలకు మూడు నామాలు పెట్టాడని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో పలమనేరు నియోజకవర్గంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ప్రతి మండలంలో ముమ్మరంగా పర్యటిస్తూ ప్రచార జోరును పెంచారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ కేంద్రంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందించడంతో పాటు గ్రామ వ్యక్తిగత సమస్యలపై ఆయన అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రత్న బయోటెక్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త రత్నారెడ్డితో పాటు పలువురు ప్రముఖులను కలసి ఈ ఎన్నికలలో తనకు మద్దతు తెలిపాలని ఆయన అభ్యర్థించారు.ఇక ఎర్రగుండే పల్లికి చెందిన చిన్నా, వెంకటేష్, సూరి, బాబు, సంతోష్, వినోద్, రమేష్ తదితరులు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం కొలమాసన



పల్లె గ్రామ నడిబొడ్డున ఆయన ప్రసంగించారు. పన్నులు పెంపు.... పథకాల కట్ తప్పా జగన్ ప్రభుత్వంలో జరిగిందేమి లేదు అన్ని రకాల ప్రజలపై భారం మోపిన సీఎం జగన్ యువత భవిష్యత్ అన్యాయం అయిపోయి వారి జీవితాలు ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లేందుకు కారణం జగన్ పోలవరాన్ని పూర్తి చేయలేకపోయిన జగన్ మద్యనిషేధం పై మాట తప్పిన జగన్ గత ప్రభుత్వ వైఫల్యాలను... ప్రస్తుత టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాష్ట్ర,యువత భవిష్యత్ బాబుతోనే సాధ్యం మైనారిటీల రిజర్వేషన్‌ను టీడీపీ కొనసాగిస్తుంది. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లిలో పలువురు పార్టీలో చేరిక...**

బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పలువురు వైకాపా నేతలు మంగళవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మేకల నాగిరెడ్డిపల్లికి చెందిన లోకేష్ గౌడు, చంగప్ప గౌడ్, వార్డు మెంబర్ జి.వెంకటేషు, పాల సుబ్బన్న, జగదీష్, శివకుమార్, సాదిక్, కదిరిప్ప, మైలేర్ సుబ్బన్న, చిన్న, నరసింహ, సెల్వరాజ్‌లతో పాటు కమ్మనపల్లి పంచాయతీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ మునిరత్నమ్మ, ఆమె కుమార్తె రమ్యకృష్ణలు సైతం మాజీ మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, కృష్ణవేణి, జయకుమార్‌లతోపాటు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారు పల్లి గ్రామం నందు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర కార్యదర్శి. క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సైకిల్ గుర్తుకు. బిజెపి కమలం గుర్తుకి ఓటు వేసి తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను బీసీ డిక్లరేషన్. 50 సంవత్సరాలు పైబడిన వారికి 4వేల రూపాయలు పెన్షన్ అందజేస్తారని మరెన్నో పథకాలను బీసీల కొరకు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ చంద్రబాబుని ఆదరించాలని. అభ్యర్థి సుధీర్ రెడ్డి. వరప్రసాద్ లను గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురవా రెడ్డి తోపాటు బూత్ కమిటీ కన్వీనర్ లు రెడ్డివారి శివశంకర్ ఎం సుబ్రహ్మణ్యం పార్టీ నాయకులు దాము ధనంజయ రెడ్డి శంకర్ రెడ్డి హరి రెడ్డి శంకర్ రెడ్డి సుబ్బన్న మునిరత్నం కాటా రెడ్డి భక్తి రెడ్డి చిన్ను గురవయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీలోకి పాపా నాయుడు పేట అర్జున్ బాబు



బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన అర్జున్‌బాబు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, పాపానాయుడు పేట వైసీపీ నాయకులు అర్జున్ బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో టీడీపీ బలోపేతనికి కృషి చేసి బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిం చుంకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### యనమల మందలో

## టీడీపీ ప్రచారం జోరు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని యనమల మంద పంచాయతీలో మంగళవారం టిడిపి ప్రచారం జోరందుకుంది. గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి థామస్ తమ్ముడు నీది ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభంజనం మొదలైందని, ప్రభం జనంలో వైసీపీ అభ్యర్థులు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు బృందం, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, తెలుగు యువత మాజీ కార్యదర్శి మోహన్ మురళి, టిడిపి నాయకులు చంగల్రాయిరెడ్డి, సుధాకర్, కృష్ణారెడ్డి, విజయ వేలు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, గోవింద స్వామి, భాస్కర్ నాయుడు, వెంకటాద్రి నాయుడు, మోహన్ యాదవ్, రాజ శేఖర్ వర్మ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి

# చెవిరెడ్డి లక్ష్మి ఓటర్లకు విజ్ఞప్తి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని ప్రతి పల్లెను అభివృద్ధి పరచాం.. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేర్చడం జరిగింది.. ఇకపై కూడా ఇలాగే మంచి జరగాలంటే జగనన్నే సీఎం కావాలి.. ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని ఆదరించండి అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం మండలం సీకె పల్లి పంచాయతీ పరిధిలో చిట్టత్తూరు హరిజనవాడ, చిట్టత్తూరు, కాలేపల్లి, కాలేపల్లి హరిజనవాడ,ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో ఆమెకు హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికారు. గ్రామ శివార్లలో యువత భారీ బైక్ ర్యాలీతో ఆహ్వానం పలికారు. అడగకనే అన్నీ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం అంటే తమకు ఎనలేని గౌరవం ఉందని, గ్రామంలో



జరిగిన అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అందరి మంచి కోరుకునే చెవిరెడ్డి బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపిస్తామని మాట ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలో మహిళలు చెవిరెడ్డి లక్ష్మీపై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ రెడ్డి, బికి రెడ్డి, సిద్ధారెడ్డి, ధనంజయ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, మొగిలి రెడ్డి, రామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మురగారెడ్డి, కాయం చిరంజీవి రెడ్డి, భాస్కరయ్య, మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శ్రీకాళ హస్తి పట్టణం 34 వవార్డ్ బిపి అగ్ర హారంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి ప్రతి గడపకు వెళ్లి జగనన్న చేసిన అభివృధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ప్రచారం నిర్వహించారు. శ్రీపవిత్ర రెడ్డికి 34 వవార్డ్ వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి టౌన్ లో 30



పవిత్ర రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

సంవత్సరాలు లేని అభి వృద్ధిని మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపిం చారు. పట్టణ నాలుగు వీధుల్లో భూగర్భ విద్యుత్, హిందూ స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేసారు, అదేవిధంగా స్వర్ణముఖి నది సుంద రీకరనాకు నాంది పలి కారు త్వరలోనే వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు అనగానే అన్ని పార్టీలు ఏకమై ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు, ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు. గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్య పు మధుసూధన్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకి సేవ చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ మిద్దెల హరి, ఆర్కాడు శంకర్, రత్నం రెడ్డి, వెంకట్ ముని రెడ్డి, బాబు, ముని రామి, నాగేంద్ర రెడ్డి, సురేష్, లక్ష్మిపతి రెడ్డి, బాబు, మునిక్రిష్ణ, చింతామణిపాండు, హరి నాయుడు, పురుషోత్తం గౌడ్, బుజ్జి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిట్టివేలు జయగోపాల్, మల్లికార్జున్ గౌడ్,మున్నా రాయల్, రవి,తలప దామోదర్ రెడ్డి,మురళి, లక్ష్మీపతి రెడ్డి,శ్రీరాములు గౌడ్, మమతమ్మ, భారతమ్మ,లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నాయీ బ్రాహ్మణులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి జగనన్న సంక్షేమ పాలనలోని సాధ్యమవుతుందని శ్రీకాళహస్తీశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఏ.శ్రీనివాసులు తెలియజేశారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం ప్ర చారం నిర్వహిస్తూ నాయీ బ్రాహ్మణులకు గౌరవాన్ని తెచ్చింది. గుర్తింపు తెచ్చింది మన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి , మరెన్నో మంచి పథకాలను మనకు అందిస్తున్నారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసినటువంటి అభివృ ద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ కారపత్రాలను అందిస్తూ ప్రచారం చేశారు. ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణుడు జగనన్నను సీఎం చేయ డానికి బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యే చేయడానికి మేమంతా సిద్ధం అంటూ తెలిపారు. ఈప్రచారంలో హరి,బాబు,సుధాకర్,కృష్ణ,ముని రామయ్య, నారాయణస్వామి, కిషోర్, సుధ, దినేష్, కార్తీక్, వెంకటేష్ పాల్గొన్నారు.



## 45 వ వార్డులో కూటమి ఇంటింట ప్రచారం..

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** తిరుపతి నగర పరిధిలోనే 45వ వార్డు లోనే పోస్టల్ కాలనీ, శివ జ్యోతి నగర్, అయ్యప్ప కాలనీ, యర్రా మిట్ట నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు జగన్నాథం, గోళ్ళ లోకేష్ నాయుడు, సూరిబాబు, విజయ్ కుమార్, మధు, లోకేష్, సుజాత, ఐసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా చోటా నాయకుల

## పనితీరుపై విమర్శలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నది. పనిచేయాల్సిన వైయస్సార్ పార్టీ నాయకులు. పదవులు పొందిన నాయకులు. కార్యకర్తలు మీనమేశాల లెక్క కడుతూ కాలయా పన చేస్తున్నారు. దీని ఫలితంగా వైయస్సార్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకును కాపాడుకోలేక చేతులారా చేజార్చుకుం టున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వార్డుల వారీగా బలాబలాలు పరిశీలిస్తే ఇతర పార్టీల కన్నా కేడర్ బలంగా ఉంది దీనిని సరైన మార్గంలో పెట్టుకోలేక నానా తంటాలు పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం కొన్ని వార్డులలో వైయస్సార్ పార్టీ క్యాడర్ ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు కొంతమంది. టౌన్ బ్యాంక్ పాలకమండలి సభ్యులు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సలహా కమిటీ సభ్యులు. దేవస్థానం. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ. వివిధ ప్రాంతాలలో నామినేటెడ్ వర్కులు. కాంటాక్ట్ వర్కులు చేసిన నాయకులు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. అని పలువురు మేధావులు శ్రీకాళహస్తి పట్టణం టి అంగళ్ళ దగ్గర చర్చించు కుంటున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కొంతమంది నాయకులు. కార్యకర్తలు లక్షలు విలువ చేసి ఆస్తులు ఇచ్చిన. వారు కుటుంబ అభివృద్ధి చేసుకున్న వారు వైయస్సార్ పార్టీ అభివృద్ధికి పని చేయడం లేదు అని చర్చించుకుంటున్నారు. నెలకు ముందు రెగ్యులర్ గా శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ ఆఫీసుకు వచ్చే నాయకులు కూడా ప్రస్తుతం పార్టీ ఆఫీస్ కి రావడం లేదని. కొంతమంది వైఎస్ జగన్మోహన్ రెడ్డి. శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అభిమానులు పదవులు పొందిన వారు వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. శ్రీ కాళహస్తి పట్టణంలో వైయస్సార్ పార్టీని అడ్డం పెట్టుకొని ఆస్తులు సంపాదించిన వారు పార్టీకి పనిచేయడం లేదని చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ నాయకుల పనితీరును పరిశీ లించి సరైన మార్గంలో పెట్టాలని మేధావులు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

**- చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుపర్తి శ్రీనివాసులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువులో మంగళ వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కనుపర్తి శ్రీనివాసులు(వాసు) ఇంటిం టి ప్రచా రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పటాన్ మస్తాన్ భాష, నారాయణ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో కలిసి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హోదా తీసుకొచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, రాష్ట్రంలో నేటి ప్రాజెక్టులు,పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ,పేద కుటుంబంలోని ఒక మహిళకు నెలకు 8,833 రూపాయిలు అందిస్తామని, వృద్ధులకు, వితంతు వులకు రూ.4వేలు పెన్షన్, వికలాంగులకు 6,000 పెన్షన్, పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయ లతో ఇళ్ల నిర్మాణం, కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మే 13వ తేదీన మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో చంద్రగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వాసుని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం వీడి వైకాపాలో 70 కుటుంబాలు చేరిక



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం ముత్తుకూరు గ్రామ పంచాయతీ పోలే పల్లి, బ్రాహ్మణపల్లి, నెర్నిపల్లి,ముత్తుకూరు గ్రామాలకు చెందిన సుమారు 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వీడి మంగళవారం వైసీపీ పార్టీలో చేరారు. సుమారు 70 కుటుంబాలు పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే 70 కుటుంబాల వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ,ఎంపీ అభ్య ర్థి రెడ్డెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజక పాలన అందిస్తున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరుఎంపీ అభ్యర్థులను ఆదరి ంచి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# శ్రీకాళహస్తి రూరల్‌లో టీడీపీ ప్రచారం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని, శ్రీకాళహస్తి మండ లం, చుక్కల నిడిగిండ్లు, తొండమనాడు, సుబ్బనాయు డు కండ్రిగ, రామలింగాపురం, ఎగువీధి గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన శ్రీకాళహస్తి నియోజక వర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

# పేదల కష్టాలు తీరాలంటే..కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి!

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** పేదల కష్టాలు తీరాలి అంటే అనాదిగా పేదల పక్షపాతి అయి న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి ఆకాంక్షించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం కరకంబాడి, మంగళం,తిమ్మి నాయుడుపాలెం ప్రాంతాలలో గడపగడపకు వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గోపి మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పేద ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు జరిగిందని, అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు.బిజెపి అధి



కారంలోకి వచ్చినప్పటి నుండి దాని, అంబానీలకు ఊడిగం చేస్తూ సంక్షేమాన్ని పెట్టారని అలాగే కార్పొ రేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్కు ఓటు వేసి తిరుపతి పార్లమెంటరీ సభ్యుడైన డాక్టర్ చింతా మోహన్ను ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాంతి యాదవ్,మించల తేజోవతి, ముని శోభ, వెంకటేష్ గౌడ్, షేక్ జావిద్,నాగరాజు, నరేష్, చంద్ర పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి

**అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు అంద రూ ఎన్నికల కమిషన్ నియమ నియమావళిని పాటించాలని నియోజకర్గం ఎన్నికల ప్రధాన అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్ స్పష్టం చేశా రు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళ వారం తిరుపతి నియోజకర్గంలో పోటీ చేస్తు న్న ఎమ్మెల్యే అభ్యర్థులతో, వారి ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్, తిరుపతి అసెంబ్లీ నియోజకర్గం ఎన్నికల అధికారి అదితి సింగ్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరా రు. ఎలక్షన్ కమిషన్ సూచించిన ఎన్నికల నియమావలిని గౌరవించి, ఎన్నికల చట్టపరిధి మేరకు ఎన్నికలు పూర్తి అయ్యి, రిజల్ట్ వచ్చే వరకు అందరూ సహకరించాలన్నారు. ఎన్ని కల సమయంలో నిర్వహించే ప్రచారాలపై వివరిస్తూ నిబందనల మేరకు అనుమతులు పొందిన తరువాతనే పద్దతి ప్రకారం నిర్వహిం చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థుల పేరి ట నమోదు అయ్యే ఖర్చులపై అవగాహన కల్పించారు.

**ఓటర్ స్లిప్పులను ఓటర్‌కు మాత్రమే అందిం చాలి....** ఓటర్ స్లిప్పులను సంబంధిత ఓటం కు మాత్రమే అందించాలని బూత్ లెవల్ ఆఫి సర్లను అసెంబ్లీ నియోజకర్గం ఎన్నికల అధి కారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం బూత్ లెవల్ ఆఫిసర్లతో జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. మే 5వ తేది లోపు నియోజకవర్గంలోని నమోదు కాపాడిన ఓటర్లందరికి స్వయంగా వారి వద్దకే వెళ్లి ఓటర్ స్లిప్పులను అందించి ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోనేలా చూడాల న్నారు. ఎవరైతే సంబంధిత ఓటర్లు ఇండ్ల వద్ద లేకపోతే వారి ఓటరు స్లిప్పులను ఎన్నికల అధి కారి కార్యాలయానికి అప్పగించాలన్నారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసే సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులైన బూత్ లెవెల్ ఏజెంట్లకు సమాచారం అందించి వారిని కూడా వెంట తీసుకెళ్లవచ్చని సూచించారు. ముఖ్యంగా ఓటర్లందరూ పోలి ంగ్ రోజున తమ ఓటు హక్కును సద్వినియో గం చేసుకునేలా ఓటర్లకు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు చంద్రమౌళి, చరణ్ తేజ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్, ఎన్నికల అధికారి అదితి సింగ్

# కాంగ్రెస్ తొమ్మిది గ్యారెంటీలు కరపత్రాలు పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్ద పంజాణి మండలంలోని శంకర్రాయల పేట, చామనేరు, నిడిగుంట, ముదరంపల్లి గ్రామపంచాయతీలో ని గ్రామాలలో మంగళవారం పెద్దపంజాణి కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దొరస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. వైఎస్ఆర్సిపి, టిడిపికి ఓట్లు వేస్తే ప్రతి ఓటు బిజెపికి చెందుతాయని ప్రస్తుత బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అయిందన్నారు.

ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివశంకర్‌కు ఓటు వేసి పలమనేరు శాసనసభ్యునిగా అఖండ మెజారిటీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను ఈ సందర్భ ంగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కమిటీ అధ్యక్షుడు శంకర్ కుమార్, నాయకుడు సుబ్రహ్మణ్యం, సుబ్బు, మల్లప్ప , రెడ్డప్ప , బాల సుబ్రహ్మణ్యం మరియ కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీకి ఘన నివాళులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రముఖ కవి, రచ యిత శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ) జయంతి సంద ర్భంగా వేమనవిజ్ఞానకేంద్రం నిర్వహించిన కార్యక్ర మంలో టీటీడీ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీశ్రీ రచించిన సంచలన కవితా సంకలనం మహా ప్రస్థానం, ఇది వెలుబడిన తరువాత తెలుగు సాహిత్యపు ప్రస్థానానికే ఓ దిక్సూచిలా వెలుగొందినది అని ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహా ప్రస్థానానికి ముందు, మహా ప్రస్థానానికి తరువాత' అని విభజించవచ్చు అని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు అన్నారు. ఇది ఒక అభ్యుదయ కవితా సంపుటి. దీనిలో మొత్తం నలభై కవితలు ఉన్నాయి. ఇందులో శ్రీశ్రీ కార్మిక, కర్షక ,శ్రామిక వర్గాలను ఉత్తేజితులను చేస్తూ, నూతనోత్సాహం కలి గిస్తూ, ఉగ్రూతలూగిస్తూ గీతాలు వ్రాసాడు. కవితా రచన మొత్తంగా 1934కూ 1940కీ నడుమ వ్రాసినవాటిలో గొప్ప కవితలను ఎంచుకుని 1950లో ప్రచురించారు శ్రీశ్రీ. ఈ కవితలు తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవిత్వమనే కవితావిప్లవాన్ని సృష్టించడానికి ఒకానొక కారణంగా భావించారన్నారు. ఈ కార్యక్రమంలో వేమనవిజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డినారాయణ,ముని లక్ష్మీ, రఫీ, నాగరాజ, శ్రీనివాసులు,జ్ఞాన ప్రసూన పాల్గొన్నారు.

# మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహాకవి శ్రీశ్రీకి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఘన నివాళులు అర్పించారు. శ్రీశ్రీ రచనలు మహాప్రస్థానం ఖడ్గ సృష్టి మరో ప్రస్థానం సిప్రాలి మొదలగు పుస్తకాలను ఆయన చిత్రపటం ముందుంచినివాళులు అర్పించారు. సంస్థ అధ్యక్షులుపి తులసీనాథం నాయుడు మాట్లాడుతూ ఆకాశమార్గాన హడావిడిగా వెళ్లిపోయే కవిత జగన్నాథ రథాన్ని భూ మార్గం పట్టించిన దీశాలిశ్రీ శ్రీ అన్నారు. ప్రజా సమస్య లను కష్టజీవుల వెతలను తమ రచనల ద్వారా ఎలుగెత్తి చాటి పరిష్కారాలు చూడడానికి నేటి కవులు రచయితలు శ్రీశ్రీని స్ఫూర్తిగా తీసుకొని కృషి చేయాలన్నారు. ప్రముఖ కవులు మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ శ్రీశ్రీ అభ్యుదయ రచనలే కాకుండా ప్రణయ గీతాలు, వేదన భరిత గీతాలు, దేశభక్తిగీతాలు, భక్తి పాటలు కూడా రాశారన్నారు. ఆధునిక కవులకు శ్రీశ్రీ మార్గదర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శిపుష్ప, చంద్రశేఖరయ్య, హర్షిత తదితరులు పాల్గొన్నారు.




# వారి సేవలు అమూల్యం!

**ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె.సంతోష రావు**



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరు గైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేస్తున్న వి.సురేష్ కుమార్, కే.విజయ్ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర రావుల సేవలు అమూల్యమైన వని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీ ఎల్‌లో వివిధ హోదాల్లో వారు వినియోగ దారులకు అందించిన సేవలను కొనియాడా రు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్లు ఎన్వివిఎస్ సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డిలు మాట్లాడుతూ సురేష్‌కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర రావులు సిబ్బందితో మమే కమై విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించారని తెలి పారు. వారి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. చీఫ్ జనరల్ మేనేజర్ల హోదాలో పదవీ విరమణ పొందిన వి.సురేష్ కుమార్, కే.విజయ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ హోదాలో పదవి విరమణ పొందిన బి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్‌లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారు లు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలు, దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘన ంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జన రల్ మేనేజర్లు జె.రమణా దేవి, వరకుమార్, పి.అయూబ్ ఖాన్, కె.గురవయ్య, వై.లక్ష్మీ నరసయ్య, ధర్మజ్ఞాని, సిజియం (ఎఫ్ఎసి) కె.ఆదిశేషయ్య, ఓఎస్‌డి శ్రీనివాసు లు, జన రల్ మేనేజర్లు రామచంద్రరావు, శోభావాల ంటీనా, మురళి, సురేంద్రరావు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాసులు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ సంతృప్తికరంగా పూర్తి

**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు అవసరమగు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ బ్యాలెట్ యూనిట్లకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియను సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, కే జ్యోతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు అవసరమగు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ బ్యాలెట్ యూనిట్లకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియను సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా బరిలో ఉన్న తుది అభ్యర్థుల జాబితా మేరకు చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలకు కలిపి ఇంకా బ్యాలెట్ యూనిట్లు 1133 అవసరం అవుతాయని, రిజర్వ్‌లో అందుబాటులో ఉన్న 682 పోను అదనంగా 451 అవసరమవుతా



యని, అలాగే ఇంకా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 2566 అవసరం అవుతాయని, అందుబాటులో రిజర్వ్‌లో ఉన్న 644 పోను అదనంగా 1922 అవసరమవుతాయని తెలిపారు. ఆ మేరకు సిఈఓ కార్యాలయం, బెల్ ఇంజనీర్లతో సమన్వయము చేస్తున్నామని తెలుపుతూ అందుబాటులో రిజర్వ్ లో ఉన్న 656 బ్యాలెట్ యూనిట్లకు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం కొరకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రాజ కీయ పార్టీల ప్రతినిధులు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవి ఎం నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పాలక పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు శంకర ప్రసాద్ శర్మ పరిశీలించారు. మంగళవారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో కట్టమంచి నగరపాలక ప్రాథమిక పాఠశాల, శర్మన్ బాలికల పాఠశాల, పీసీఆర్ జూనియర్ కళాశాలల్లోని 18,19,20, 66, 67, 68, 69, 50, 26, 45, 47 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపట్టిన కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లును తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వారిగా చేపట్టిన ఏర్పాట్లను, రూట్ మ్యాప్ లను, పోలింగ్ కేంద్రాల లేఅవుట్ ప్లాన్లను ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లు బాగున్నాయని వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.



30సీటీఆర్52 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు శంకర ప్రసాద్ శర్మ

# తిరుపతిలో వైసీపీకి గండి

**- పక్కా ప్లాన్ తోని కూటమి ప్రచారంపై దాడులు**
**- టీడీపీ నేత నరసింహ యాదవ్ ఆరోపణ**
**- వైసీపీ నుంచి భారీగా టిడిపిలో చేరికలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత నెల రోజులుగా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు, జనసేన బిజెపి టిడిపి నాయకులతో కలసి చేస్తున్న ప్రచారంతో నియోజకవర్గ పరిధిలో వైసీపీకి భారీ గండి పడింది. నియంతల వ్యవహరిస్తున్న భూమన కుటుంబం వైకిరి నచ్చక ఆ పార్టీ నాయకులు అందులో ఆత్మాభిమానాన్ని చంపుకోని కొనసాగలేక ఆ పార్టీకి దూరమవుతున్నారు. ఆరణి విస్తృత ప్రచారంతో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఈ నెలరోజుల వ్యవధిలో సుమారు 1000 మందికి పైగా ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఆటోనగర్ 2వ డివిజన్ పరిధిలోని వైసీపీకి చెందిన సుమారు వందమంది నాయకులు ఆ పార్టీకి బాయ్ బాయ్ చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ సమీక్షంలో భారీ ఎత్తున వైసీపీ నుంచి భారీ ఎత్తున చేరారు. ఈ



కార్యక్రమానికి జనసేన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యే మోహన్, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ యాదవ్ సమీక్షంలో టిడిపిలో చేరిన ముఖ్య నాయకులు ఆటోనగర్ డివిజన్ కు చెందిన చల్లకలై సెల్వం, గోపి, శంకర్ రెడ్డి, వీరయ్య, దశరథ, మనోహర్ నాయుడు, వెంకటేష్, రాజు, సుధాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రామచంద్ర, రామరాజు, రాము, కుట్టి, దాసు నాయుడు,శివశంకర్ రెడ్డి, వికే లక్ష్మణ్, అర్జున్, వెంకటేష్, కృష్ణ, సృజన్, సుబ్బారావు చౌదరి తో పాటు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అరాచక శక్తులను పెంచి పోషిస్తున్న భూమన కుటుంబంపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి గత వారం రోజులుగా నియోజకవర్గంలో చేపడుతున్న విస్తృత ప్రచారంతో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అభినయ రెడ్డి వైసిపి అల్లరి ముకలు నాలుగు రోజులుగా పక్క ప్రణాళికతో ప్లాన్ వేసి బైరాగి పట్టడి, యాదవ కాలనీ, కొర్లగుంట మారుతి నగర్, గిరిపురం ప్రాంతాలలో గొడవలు సృష్టిస్తూ ప్రచారానికి అడ్డు అడ్డు తగులుతున్నారని మండిపడ్డారు. వైసిపి ఓటమితో కూటమిపై ఈ విధమైన అరాచక శక్తులు ప్రచారాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, తమ ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై వెంటనే చర్యలు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కడప కోడూరు రౌడీలు గుండాలు తిరుపతికి తరలించి గత ఎన్నికలలో అవకతవకలుకు పాల్పడిన విషయం మీడియాకు ప్రజలందరికీ తెలుసు అన్నారు. 2014- 2019 లో ఎమ్మెల్యేగా సుగుణమ్మ, తుడా చైర్మన్ గా అర్బన్ డెవలప్మెంట్ కు సంబంధించి నగర అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా తాము తీసుకున్న నిర్ణయాలతో నాలుగు రోడ్లు వేస్తే అదే అభివృద్ధి అంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మబ్బుదేవ నారాయణ రెడ్డి, వూకా విజయ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి దంపూర్ భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డి రామ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పెంచలయ్య, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మ్యానిఫెస్టో సూపర్ సక్సెస్..

**- అభివృద్ధి..సంక్షేమం సామాజిక న్యాయం ఎన్డీఏతోనే : ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అభివృద్ధి...సంక్షేమానికి ఉమ్మడి మ్యానిఫెస్టో పెద్దపీట వేసిందని తెలుగుదేశం....బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎనిమిది లక్షల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం10,11 డివిజన్లలో టిడిపి సినియర్ నేతలు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆరణి శ్రీనివాసులు ప్రచారం చేపట్టారు. ముందుగా నడివీధి గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. జనసేన సీనియర్ నాయకులు పొలకల మల్లిఖార్జన్ నాయకత్వంలో పదకొండవ వార్డుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకురాలు సరస్వతి, ఆమె అనుచరులు జనసేనలో చేరారు. సరస్వతితో పాటు రామకృష్ణ, వినోద్ కుమార్, హరిబాబు, సురేష్ లకు ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, వూకా విజయ్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి, మన్యం శ్రీనివాసులు, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, బిజి కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు వరప్రసాద్, పొనగంటి భాస్కర్ , జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సుభాషిణి, కిరణ్ రాయల్, రాజారెడ్డి,గుత్తా నాగారాజు, సరితా నాగరాజు, బండ్ల లక్ష్మీపతి రాయల్ పాల్గొన్నారు.



# శ్రీవారికి సమర్పించిన మొదటి గోవింద కోటి



1001116 సార్లు గోవింద కోటి రాసిన 17 ఏళ్ల చిన్నారి

**తిరుమల,మేజర్‌న్యూస్:** మొట్టమొటి గోవింద కోటి రాసిన పుస్తకాన్ని శ్రీవారికి సమర్పిం చారు భక్తులు. బెంగళూరుకు చెందిన 17 ఏళ్ళ చిన్నారి వీ కీర్తన 6 నెలల వ్యవధిలోనే గోవిందకోటి పూర్తి చేసి సోమవారం నాడు తిరుమలలోని ఆర్జితం కార్యాలయంలో సమర్పించారు. దీంతో పాలకమండలి నిర్ణయం మేరకు కీర్తనతో పాటుగా చిన్నారి కుటుంబ సభ్యులకు శ్రీవారి విఐపీ బ్రేక్ దర్శనభాగ్యం కల్పిం చింది టీటీడీ. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కీర్తన కుటుంబ సభ్యులు స్వామి వారి సేవలో పాల్గొను మొక్కులు సమర్పించుకున్నారు. దర్శన అనంతరం గోవిందకోటి రాసిన కీర్తన మీడియాతో మాట్లాడుతూ మొదటి గోవింద కోటి రాయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా ఇలవేల్పు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి గోవింద కోటి రాయాలని అనుకున్న తెలిపారు. నేనే మొదటి వ్యక్తి కావడం చాలా గర్వంగా ఉందని తన ఆనందని వ్యక్త పరిచారు. 1001116 సార్లు స్వామి వారి నామాలు వ్రాసి టీటీడీకి సమర్పించానని తెలిపారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న యువత

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని భీమవరం, అక్కగారిపేట, పెన్నేపల్లి గ్రామానికి చెందిన యువత జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నాయుడుపేటలోని బిజెపి కార్యాలయం నందు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువతతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న డా.నెలవల విజయ్ శ్రీ ని అధ్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పార్ధసారధి, నియోజకవర్గ ఇంచార్జి ఆది నారాయణరెడ్డి, విస్తారక్ రామిరెడ్డి, అధ్యక్షులు గోగుతొట్టి మురళి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, గణేష్, పృథ్వి పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థి దెయ్యాల రమేష్ కుమార్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తో పది సంవత్సరాలు పాటు కల్పిస్తామన్నారు. ఈ హోదా రావడం వల్ల ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తారన్నారు. ఎల్‌కెజి నుండి పీజు వరకు ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య అందిస్తామన్నారు. మండలంలోని టీకేయంపేట, సిడి కండ్రిగ పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు దినకర్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్, యుగంధర్ రాజు, పోల్చారెడ్డి శివారెడ్డి, వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



**చలివేంద్రం ప్రారంభం:** పంచాయతీ కార్యదర్శి మణిరత్నం స్థానిక బస్టాండ్ వద్ద చలివేంద్రని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు విపరీత ఉన్న కారణంగా బస్టాండ్ వద్ద ప్రయాణికులు గ్రామస్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## డైట్ సెట్‌కు ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ , ప్రైవేట్ కళాశాల డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ 2024 అడ్మిషన్ కొరకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 24 నుండి మే 9 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ నందు జనరల్ అభ్యర్థులకు 50% , ఎస్సీ ఎస్టీ, వికలాంగుల అభ్యర్థులకు 45 మార్కులు కలిగి ఉండాలన్నారు. డైట్ డి ఈ ఈ సెట్ 2024 ప్రవేశ పరీక్ష మే 24 పరీక్ష ఆన్లైన్లో నిర్వహించడం జరుగుతుంది. 30న ఫలితాలు విడుదలవుతాది. ఉత్తీర్ణత అయిన అభ్యర్థులు జూన్ 6 నుంచి 8 వరకు వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవాలి. జూన్ 12 నుంచి 15 వరకు జిల్లా విద్యా శిక్షణ సంస్థ సర్టిఫికెట్లు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీట్లు కేటాయించిన కళాశాలలో జూన్ 20 నుండి తరగతులు నిర్వహించడం జరుగుతుందని డైట్ ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు



**కోట,మేజర్ న్యూస్:** కోట మండల పరిధిలోని వెంకన్నపాలెం సచివాలయంలో మంగళవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మనాయుడుపాలెం, వెంకన్నపాలెం, తాటితోపు, వీరారెడ్డి సత్రం గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, వైద్యులు పి రూప ,ఆర్ సుధా, మునిశేఖర్ ,ఏఎన్ఎం నిరోషా, పంచాయతీ సెక్రటరీ అల్లాబక్షు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి - తెలుగుదేశం నేత గాలి మురళి నాయుడు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబు నాయుడు, గోపాలకృష్ణ రెడ్డి, చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సైకిల్ , పుష్పం,గుర్తుకు ఓటేయాలని అత్యధిక మెజారిటీతో ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం బిజెపి జనసేన అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని రెడ్డిని , వెలగపూడి వరప్రసాద్. గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి రావిళ్ళ మునిరాజ నాయుడు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చేన్ను రాఘవులు యాదవ్, ఉన్నం గోవర్ధన్ నాయుడు, మాజీ విజయ్ కుమార్ నాయుడు, ఘట్టమనేని శంకర్ నాయుడు, కిరణ్ నాయుడు, రాజా నాయుడు, మహేష్ నాయుడు,హరి నాయుడు, వివేక్ నాయుడు, బత్తెయ్య, శివ,వెంకటాచలం, పులి చరణ్, రత్నయ్య, సుబ్రహ్మణ్యం, చెంచయ్య, సాలిరాజా, నెలబల్లి సునీల్ కుమార్, ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేటి యువత క్రమశిక్షణతో మెలగాలి : ఎస్వీయు వీసీ

**- ఎస్వీయు కాలేజ్ ఆఫ్ కామర్స్ వార్షికోత్సవం**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి తరం యువత మానవ సంబంధాలను పెంపొందించుకొని క్రమశిక్షణతో మెలుగుతూ ఆకాశమే హద్దుగా ఎదిగే అవకాశాలను దక్కించుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కాలేజీ మొట్టమొదటి వార్షికోత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పివి నరసయ్య కోఆర్డినేటర్ ఆచార్య జి.అంజన్ బాబు ఆధ్వర్యంలో శ్రీనివాస ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విసి రాజారెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ మహమ్మద్ హుస్సేన్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎం వెంకటేశ్వర్లు, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ ఆచార్య పి రఘునాథరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ హెడ్ ఆచార్య జి అంజన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాల వార్షికోత్సవ మాగజైన్ ను యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో డేటా సైన్స్ కోర్సుల్లో ప్రపంచ స్థాయి కంపెనీలతో ఎం ఓ యు ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన స్విమ్స్ డైరెక్టర్, ఆర్.వి కుమార్ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యాన్ని కాపాడ్డానికి వైద్యుడు ఎంత ముఖ్యమో దేశ ఆర్థిక అభివృద్ధికి కామర్స్ మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ నిపుణులు అంతే అవసరమని పేర్కొన్నారు. కళాశాలలోని విద్యార్థులందరూ ఆయా రంగాలలో నిష్ణాతులై దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య ఓ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం నిరంతరం పోరాటం చేయాలని ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను యువతకు గుర్తు చేశారు. అనంతరం డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ హెడ్ ఆచార్య జి అంజన్ బాబు మాట్లాడుతూ కళాశాల వార్షికోత్సవ నిర్వహ ణకు ఫ్యాకల్టీ మెంబెర్స్, రీసెర్చ్ స్కాలర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, స్టూడెం ట్స్, కలిసికట్టుగా పనిచేయడం వల్లనే ఈ కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా పూర్తి చేశామని, ఈ విధంగా కలిసికట్టుగా పనిచేయడంతో కళాశాలకు, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించగలుగుతామన్నారు.

## దేశం అభివృద్ధి నరేంద్ర మోడీతోనే సాధ్యం

**–బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాదరావు**



**గూడూరు, మేజర్ న్యూస్:** దేశం అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా మళ్లీ భారతదేశానికి నరేంద్ర మోడీని ప్రధానిగా గెలిపించుకోవాలని కూటమి తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణం సనత్ నగర్ లో తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప, నాయుకులతో కలిసి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వరప్రసాదరావు మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే సంవత్సరంలోపు సముద్ర ముఖద్వారాలను ఓపెన్ చేయిస్తామని అదే విధంగా పులికాట్ సరస్సులో కేంద్ర పర్యావరణ శాఖ ఆంక్షలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సడలింప చేయిస్తానని వెల్లడించారు. పట్టణంలో అసంతృప్తిగా మిగిలిపోయి ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానన్నారు. ఆటోనగర్ నిర్మాణాన్ని వేగవంతంగా జరిగేలా చూస్తానని వెల్లడించారు. గూడూరు పట్టణంలోని చెరువును సుందరవందనంగా తీర్చిదిద్ది విహారయాత్రాస్థలంగా ఏర్పాటు చేస్తామన్నారు. గూడూరు మున్సిపాలిటీకి అమృత పథకంతో సమానంగా కేంద్రం నుండి నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తానన్నారు. గూడూరు నియోజకవర్గం వివిధ ప్రాంతాల్లో అటవీశాఖ అడ్డంకులతో ఆగిన పనులు అనుమతితో రోడ్లు ఏర్పాటు చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించే సంక్షేమ పథకాలు ,అభివృద్ధి ప్రపంచ దేశాల్లో కీర్తింపబడుతున్నాయన్నారు. అనంతరం రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ నరసప్ప బీజేపీ పార్టీలో చేరారు. ఆయనకు వరప్రసాద్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి , గిరి రెడ్డి, కోటారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బిందు రెడ్డి, వాకాడు ,చిట్టమూరు, కోట మండల పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్, శరత్ రెడ్డి, రమేష్, యారం వెంకటసుబ్బయ్య, మన్నెం శ్రీనివాసులు శ్రీనివాసులు, దయాకర్,వినిష్ దాసరి వెంకటేశ్వర్లు,,దిలీప్, మధిర సునీల్ కుమార్, మహిళా నాయకురాళ్లు తూపిలి లక్ష్మి , జీనత్, భవాని పాల్గొన్నారు.

## నాన్న గెలుపు కోసం..... లక్ష్మీ సాయి ప్రియ ప్రచారం

హ వెంకటగిరి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గెలుపు కోసం తన కుమార్తె లక్ష్మీ సాయి ప్రియ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోపూరు, దందోలు, నడింపల్లి, డి ఉప్పరపల్లి గ్రామాలలో ఆమె తన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు తన తండ్రి పై చూపిస్తున్న అభిమానం తన తండ్రి హాయంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, ప్రజలు అందిన సంక్షేమ పథకాలు అందుకు నిదర్శనం అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని తన తండ్రి కురుగొండ్ల రామకృష్ణన అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్డీఏ కూటమి తరపున రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. మీ ఆప్యాయత అభిమానం తో తన తండ్రి గెలుస్తాడన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, పులి జనార్దన్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,చెలికం. భాస్కర్ రెడ్డి, రంగినేని రాజా, దట్టం మధుసూదన్ రావు, శివ ప్రసాద్ రెడ్డి, మోపూరు శంకర్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు మండల నాయకులు పాల్గొన్నారు.



## కిలివేటి ప్రచారం విజయవంతం చేద్దాం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న కిలివేటి సంజీవయ్య ప్రచారం విజయవంతం చేయాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మండలంలోని వైసీపీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వైసీపీ ఎన్నికల ప్రచారం పెళ్ళకూరు మండలంలో 03,04 తేదీలలో ఉంటుందని వారు తెలిపారు. మొదటి రోజు ప్రచారం ఉదయం 7 గంటలకు తాల్వాయిపాడు లో ప్రారంభమై సాయంత్రం 9 గంటలకు పాలచర్ల ముగుస్తుందని వారు పేర్కొన్నారు. మండలంలోని వైసీపీ వివిధ హోదాలో ఉన్న నాయకులు,వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియా సైనికులు,ఇటీవల రాజీనామా చేసిన వాలంటీర్స్ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి , జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మండల వైసీపీ కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,జెసిఎస్ కన్వీనర్ రఘు నాయుడు, నాయకులు పివి రమణారెడ్డి,గుండాల సురేష్ రెడ్డి, పాలూరు మహేంద్ర రెడ్డి, ఓడూరు వినోద్ రెడ్డి,లింగం నాయుడు,అట్ల గోపాల్,సాగి జితేంద్ర,బండి బాలు, మట్టిపాటి చెంగయ్య, చుట్టు గురవయ్య ,అట్ల కృష్ణయ్య,శ్రీపురం మునిరాజ,తదితరులు పాల్గొన్నారు.

## గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ 15వ వార్డు కూర్మాయిపురంలో గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా లక్ష్యం లక్ష ఓట్ల మెజార్టీయే ద్యేయంగా తెలుగుదేశం పార్టీ సూపర్ 6 పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీ , సీబీఎన్ పిఏ మనోహర్, విస్తీర్ణ విభాగ కమిటీ చైర్మన్ డాక్టర్ సురేష్,. మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి గోపీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, జనసేన ఇంచార్జ్ డాక్టర్ నరేష్ , బిజెపి నాయకులు తులసినాథ్ డాక్టర్ వెంకటేష్ ఎంపీపీ ఎక్స్, సమన్వయ కమిటీ సభ్యులు కన్నన్, మంజునాథ్ , కౌన్సిలర్లు సోము ,సురేష్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ఆర్‌రవి, వేణు, త్రిలోక్ భారతి, కొత్తపేట నాయకులు వాసు జయమ్మ, మహేంద్ర, వరదరాజులు,కృష్ణ, మణి, సుకుమార్, మురళి బాలాజీ,రాహుల్ కుమార్, కొత్తపేట యూనిట్ ఇన్చార్జి అప్పు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి గెలవాలని గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తెదేపా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలవాలని మంగళవారం మండలంలోని రాయలచెరువు పేట గ్రామదేవత చాంతాలగంగమ్మ ఆలయంలో తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం ఏటా, పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవి, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు రాజీనామా



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలోని చెందోడు, వాంజీవాక, కోట, సిద్ధవరం, కొక్కుపాడు సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న 13 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. మంగళవారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. వాలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వానికి వారధిగా లబ్ధిదారులకు అందజేశామన్నారు. వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు, అనారోగ్యంగా ఉన్న రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. అలాంటిది వాలంటీర్లను టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు హేళన చేస్తూ పలు ఆరోపణలు చేస్తున్నందున మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

## జర్నలిస్ట్ ఉత్తరాది హరిప్రసాద్‌కు ఏమైనా జరిగితే ఊరుకోం

**- ఏపిడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు మునిరత్నం**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజక వర్గం, చౌడేపల్లి మండలంలో నిజాయితీగా వార్తాకథనాలు, స్టింగ్ ఆపరేషన్లు చేస్తున్న మామిత్రుడు ఉత్తరాది హరిప్రసాద్ స్థానిక రాజకీయ నాయకుల నుండి బెదిరింపులు వస్తున్నాయని,ఆయన గత రెండుమూడు రోజుల నుండి డిప్రెషన్‌లో ఉన్నాడని ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు టి.మునిరత్నం మాట్లాడుతూ ఏది ఏమైనా దేవాదాయ భూముల ఆక్రమణగురించి,శబరీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ లపై వార్తాకథనాలు రాస్తే ఇంతలా ఇబ్బంది పెడతారా? ఒక దళిత జర్నలిస్టు నిజాయితీ గా వార్తలు రాస్తే నరికేస్తాం అని,పెనునీది పేపర్ నీది,ఏం రాస్తావో రాసుకో అంటూ బెదిరిస్తారా? ఖబర్దార్ రాజకీయ నాయకుల్లారా! ఆయనకు ఎవరూ లేరు అనుకున్నారా? మేమంతా ఆయన వెంటే ఉంటాము.దేవాదాయ భూములకు సర్పంచులకు ఏమిటి సంబంధం,మా అనుమతి లేకుండా ఒక్క ఇటుక కూడా పెట్టలేరు అని అన్నారట,మీరు ఎక్కడా బినామి ఆస్తులు సంపాదించలేదా? చౌడేపల్లి మండలం,శెట్టిపేట గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 172 లో 25.15 ఎకరాల జమ్మికుంటను ఆక్రమించినది ఎవరు?అధికారం ఉందని చెరువులను ఆక్రమిస్తారా? ఆదాయానికి మించి ఆస్తులు లేవామీకు చెప్పండి. దేవాదాయ భూములను అనుభవం ఉంటేచాలు వాళ్ళకే భూమి చెందుతుందని ఏ చట్టం చెబుతుంది.ఒక సర్పంచ్ గా ఉన్నవ్యక్తి కి ఆ మాత్రం తెలియదా? ఆక్రమించుకోవచ్చును అని చెప్పడానికి నీకేమి అధికారాలున్నాయి.ఆయన పెద్దపంజాణి లో ఎంతమందికి న్యాయం చేశాడు. గంగవరంలో ఎంతమందికి న్యాయం చేశాడో ,పలమనేరులో ఎంతమందికి న్యాయం చేశాడో మీకు తెలుసా? ఆయన ఒక్కడే ఉన్నాడనుకొని ఉబలాటం పడకండి.చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ఆయన సైన్యం ఉంది.జాగ్రత్త ఇంకోసారి ఆయన జోలికొచ్చారో బావుండదని,ఉత్తరాది హరిప్రసాద్ యస్సి అని తెలిసికూడా అతన్ని బెదిరిస్తున్న వీరి పై చౌడేపల్లి పోలీసులు యస్సి,యస్టి అత్యాచార నిరోదక చట్టం 1989 ప్రకారం కేసునమోదు చేయాలి.అలాగే బెదిరిస్తున్న వీరు ఎక్కడా అవినీతి చేయలేదని అఫిడవిట్ ఇవ్వగలరా?అని మునిరత్నం తెలిపారు.

## ప్రచారంలో "ఫ్యాన్" జోరు

**- అభివృద్ధి ప్రభుత్వానికి పట్టం కట్టండి...**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి గెలుపుకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండలంలోని చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామంలో ప్రచారాన్ని స్పీడ్ పెంచారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతూ ఉండడంతో మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలలో పార్టీ నాయకుల ప్రకారము హోరెత్తిస్తున్నారు. ఓటర్ల వద్దకు పదేపదే వెళ్లి ఫ్యాను గుర్తును మర్చిపోవద్దని పోలింగ్ రోజున రెండు మార్లు బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి గెలిపించి మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యవేడు నియోజకవర్గ పరిశీలకుడు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నమ్మ రెడ్డి కండ్రిగ, లక్కలపూడి వాండ్ల ఊరు, వాసుదేవాపురం, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించిన మండల స్థాయి నాయకులను గ్రామస్తులు దుశలవలు పూలమాలతో సన్మానించి పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబడిన నవరత్న పథకాలు తిరిగి మళ్లీ సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు ప్రతి ఒక్కరు ఓ సైనికుల పని చేయాలన్నారు మన పార్టీ గుర్తు ఫ్యాను గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మికి, ఎంపీ అభ్యర్థి రెడ్డి అప్పన్నకు అను ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ అభ్యర్థులను అభ్యర్థించారు. అదేవిధంగా వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటర్ అభ్యర్థులు తమ అమూల్యమైన ఓట్లను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృపా లక్ష్మి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి దొరస్వామి, మండల కన్వీనర్ కే విజయకుమార్ రెడ్డి, ఏం సి చైర్మన్ కమలాకర్ రెడ్డి, సింగల్ వండో అధ్యక్షులు గోవిందరెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు సురేష్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు లోకేష్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, వైస్ ఎంపీపీ కోదండన్, ఎంపీటీసీ సభ్యురాలు కుసుమ కుమారి, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, మిట్టూరు దేవరాజులరెడ్డి, బలిజపల్లె నవీన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, స్టేట్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, పులికల్లు బాలాజీ, కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిహెచ్ రామకృష్ణా రెడ్డి, సర్పంచ్ అరుణ, రాజారెడ్డి, నరసింహారెడ్డి, కలవగుంట అనిల్ కుమార్ రెడ్డి, గంగుపల్లి రవి, ఎస్సీ సెల్ దాము తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న కిలారి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**

మండలంలోని తల్వాయిపాడు గ్రామానికి చెందిన కిలారి బాలకృష్ణ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నివాసం నందు అయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలో చేరారు. ఎన్.డి.సి.సి.బి బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్ప పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 03 తేది జరగబోయే ఎన్నికల ప్రచారంలో తల్వాయిపాడు గ్రామం నుండి మరో 25 కుటుంబాలు టీడీపి నుండి వైసీపీ లోకి చేరుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వాలంటీర్ సాయి పాల్గొన్నారు.

## అభివృద్ధి పరుగులు పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మే13న జరగనున్న సార్వత్రికఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును, మరో మారు నరేంద్రమోదీని ప్రధానిని చేసేందుకు తిరుపతి ఎంపీగా వరప్రసాద్‌ను కమలం గుర్తుకు, సత్యవేడు అభ్యర్థి కోనేటి ఆదిమూలంకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీ చేకూర్చాలని ఓటర్లను కోరారు. మీరు ఓటు వేయడమే కాకుండా, తెలిసిన వారందరికి కూడా రాష్ట్ర పరిస్థితిని తెలియజేసి,అందరూ కూడా సైకిల్, కమలం గుర్తుపై ఓట్లు వేయించి, తమ బిడ్డల భవిష్యత్ కొఱకు అభివృద్ధి చెందే ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసుకోవాలి అని ఆదిమూలం అన్నారు. ఇసుక పాలెం, సాధన వారి పాలెం, శాతంబెడు, కువ్వకులీ, సంతవేలూరు, ఆంబూరు, మరదవాడ, కలత్తూరులో ప్రచారం చేశారు. మధ్యాహ్నం నుంచి కురింజలం, కాంబాకం, ఇందిరానగర్, చావాలి లింగమనాయుడు పల్లిలో ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. యుగంధర్ రెడ్డి, నరసరాజు, నాగరాజు యాదవ్, జయచంద్ర నాయుడు, మాజీ ఎంపీపీ బొందు భారతి, మునిభూషణమ్మ, దశరథన్, కుమార్, లక్ష్మీపతి రెడ్డి, నందకిషోర్, బాబు రెడ్డి,మునస్వామి, రమణయ్య, హరి ప్రసాద్, అభిరామ్ చౌదరి, శంకర్, రాజశేఖర్రెడ్డి, ఇందిరానగర్ నుండి సుదర్శన్ రెడ్డి,మోహన్ నాయుడు, జయేంద్ర,కావడి భాస్కర్, అగ్గి రామయ్య, సిద్దలయ్య, నాగరాజు, శ్రీనివాసులు వాణి, సుమతి, మయూరి, సుజాత, జయచంద్ర నాయుడు, శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీలో... చతికలబడ్డ సైకిల్...

**-వైయస్ఆర్సీపీలో 50 కుటుంబాలు చేరిక**

**- సాదరంగా స్వాగతించిన తుడా చైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం సప్తగిరి కాలనీ పంచాయితీలో సైకిల్ చతికిలపడింది. టీడీపీ నుంచి వైసీపీ లోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. మంగళవారం తుమ్మలంగుంట నివాసం వద్ద తుడా చైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో సప్తగిరి కాలనీ పంచాయతీ నుంచి ఏకంగా 50 కుటుంబాలు వైసీపీలో చేరారు. వీరిని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదరంగా స్వాగతించారు. పార్టీ కండువాలు కప్పి మోహిత్ రెడ్డి అన్ని విషయాల్లో అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. ఏకంగా 50 కుటుంబాలు వైసీపీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరింది. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేసిన పార్టీని ఆధరిస్తాంనేందుకు ప్రతిపక్ష పార్టీ టీడీపీ నేతలు స్వచ్ఛందంగా వైసీపీలో చేరుతున్న పరిమాణాలు నిదర్శనమని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు మరింత అభివృద్ధిని, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని తెలియజేశారు. చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిస్వార్థంగా సేవా చేశారని, ఎమ్మెల్యే గా నా పట్ల ఎంతో నమ్మకంతో ప్రజలు తనను ఎన్నుకున్నారని, వారి రుణం తీర్చుకోలేనిదని నిరంతరంగా చెప్పే వారన్నారు. ఆయన రాజకీయ జీవితాన్ని, సేవా గుణాన్ని దగ్గరగా చూశానని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ.. నమ్మిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మనసా, వాచా, కర్మణా మంచి చేసేందుకు సంకల్పిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వారిలో బిఆర్ కె రమేష్, రవి, సురేష్, మధు, ప్రసాద్, సుధాకర్ రెడ్డి, షణ్ముగం, భాష, ఆంజనేయులు, సిహెచ్ జ్యోతి, మమత ,భవాని, వినోద్, ఈశ్వర్, ఝాన్సీ, సుబ్రమణ్యం, బబ్లు, చరణ్, హర్ష, లోకేష్, ప్రసాద్, గంగాధర్, గంగ, రాధ, చిన్నయ్య, పవన్, అజయ్, తదితరులు వైసీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, లక్ష్మీ నారాయణ , మహ్మద్ కాసిమ్, రజాక్, దేవరాజులు, సుధాకర్, మణి, సతీష్, భాస్కర్ , సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదిరాయి కార్మికుడు

## - నేడు కార్మిక దినోత్సవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో నేడు భారత కార్మిక రంగం తీవ్ర సవాలు ఎదుర్కొంటుంది. ముఖ్యంగా అసంఘటిత రంగంలోని వారు, నిర్మాణ రంగంలోని పనిచేస్తున్న శ్రమ జీవులు జీవన సమరంలో పరాజితులుగా మిగుతులున్నారు. వారిని ఆదుకోవడానికి కొన్ని చట్టాలు చేసిన అవి పూర్తి స్థాయిలో అమలు నోచుకోక చుట్టబండలయ్యాయి. దారితప్పిన వారి బ్రతుకుబండిని గాడిలో పెట్టడానికి, సామాజిక భద్రత కల్పించడానికి సర్కారు ఇప్పటికైన పూనుకోవాలి. ఆ మేరకు పాలకులపై వత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యం కావాలి. ప్రభుత్వాలు ఉత్పత్తి, ఉత్పదత స్వదేశంలో పెంచి భారత తయారీ రంగాన్ని ఫలోపేతం చేయాలని "మేకిన్ ఇండియా" అని మోది, స్కిల్ డవలప్మెంట్ అని జగన్ సర్కార్ పిలుపుతో స్వదేశీ, విదేశీ పెట్టుబడులకు బారులు తెరిచి నూతన పారిశ్రామిక సంస్కరణలకు బాటలు వేయడం సంతోషదాయకం. అయితే సగటు కార్మికుడు సంక్షేమాన్ని దృష్టిలోవుంచుకొని ప్రభుత్వ సంస్కరణలు, చట్టాలు, అదికారులు అమలుచెయ్యాలి. కార్మికుడే ఆర్థిక వ్యవస్థకు మూలనిధి అని అంశాన్ని ప్రతికార్మికుడు తెలుసుకొని, హక్కులు సాధన కోసం, కార్మిక చట్టాల అమలుకు యావత్తుకార్మిక వర్గం నడుంబిగించాలి. కార్మిక శక్తికి ప్రతిరూపమైన 'మేడే'కు పునాది ఏ సోషలిస్టు రాష్యాలోనో, కమ్యూనిష్టు చైనాలోనో పడలేదు. పెట్టబడిదారీ వ్యవస్థ దేశమైన అమెరికా దానికి కేంద్రస్థానంలో రోజుకు పదిహేను పదహారు గంటల పనితో విసిగి వేసారిన కార్మికులు శ్రమదోపిడికి వ్యతిరేకంగా గళమెత్తిన సందర్భమే "మేడే". అమెరికాలోని చికాగో నగరం వేదికగా 1886లో మే ఒకటిన తొలిసారిగా పెల్లుబికిన నిరసనలే అందుకు పునాది. అదే తరువాత ప్రపంచ కార్మికులకు పర్వదినమైంది. 100కు పైగా దేశాల్లోని కార్మకులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం పరిపాటి. గడచిన నూట ముప్పై సంవత్సరాల్లో ప్రపంచంలో అనేక మార్పులు వచ్చాయి. కార్మిక శక్తి విస్తరించి, మరింత వ్యవస్థీకృతం అయింది. అదేస్థాయిల వారి కష్టాలు, కన్నీళ్లూ కూడా పెరిగాయి. కార్మికులపా అంక్షలు అధికమయ్యాయి. ఉద్యోగ భద్రత గాలిలో దీపమైంది. ప్రమాదాల బాధితులకు తగిన పరిహారం కొరపడింది. ముఖ్యంగా ప్రపంచ దేశాలను సుడిగాలి మాదిరిగా చుట్టేస్తున్న ప్రపంచీకరణ కార్మికుల పాలిట ఆశనిపాతం అవుతుంది. ప్రజాస్వామ్యభారతం సైతం దీనికి మినహాయింపు కాదు. రెండున్నర దశాబ్దాల క్రితం ఆర్థిక సంస్కరణలకు తెరలేచిన మనదేశంలో కార్మికుల స్థితిగతులు, పని పరిస్థితులు రోజురోజుకూ తీసికట్టుగా మారిపోతున్నాయి. జనాభా పెరుగుదల, నిరుద్యోగ సమస్యల వలన ఒక పనికి పదిమంది వరసకడుతున్నారు. కార్మిక శక్తికి విలువ తీసికట్టవతోంది. లెక్కకు ఎన్ని కార్మిక చట్టాలున్నా అమల్లో అవి చుట్టుబండలవుతున్నాయి.

### కొరగాని చట్టాలు...

మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్న భారతదేశంలో కార్మికుల సంక్షేమాన్ని లక్ష్యించే చట్టాలు అనేకం ఉన్నాయి. ఒక్క కేంద్రప్రభుత్వ పరిధిలోనే 55 చట్టాలు ఉండగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కార్ కార్మిక సంక్షేమం కోసం చట్టాలను పదును పెట్టి అమలుచేస్తుంది. కార్మిక సంఘాల చట్టం (1926) ప్రకారం కనీసవేతనాలు పనిపరిస్థితులు సాంఘిక భద్రత కార్మిక సంక్షేమం. ఉపాధి శిక్షణ, మహిళలకు సమాన అవకాశాలకు సంబందించి వేర్వేరు చట్టాలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రప్రభుత్వాలు తమ పరిధిలో పలు చట్టాలు చేశాయి. ఈ తీరు కార్మిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తున్నా అదికారు ఆచరణలో చిత్తశుద్ధి చూపించాలి. కొన్ని సంధర్భాలలో పోరాడితే తప్ప చట్టాలు అమలుకాని దుస్థితి మనదేశ కార్మికులది. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల్లో తగు మార్పులు తీసుకురావడంపై ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతే మంచి పరిణామం ఏర్పడుతుంది. పారిశ్రామిక వాతావరణం నేడెంతగానో మారిపోయింది. ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తిరంగం వాటా తగ్గి, సేవలరంగం వాటా పెరిగింది. కార్మికుడు అనే పదాన్ని పునః నిర్మించవలసిన రోజులివి. ఆ మేరకు చట్టాల్లో మార్పులు చేయకుండా, కేంద్రప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని కార్మిక వర్గం తీవ్రంగా చర్చిస్తుంది. ఉదాహరణకు ఫ్యాక్టరీల చట్టాన్ని 1948లో రూపొందించారు. 1987 తరువాత అందులో ఎలాంటి సవరణలు చేయలేదు. ఈ మధ్యకాలంలో దేశ పారిశ్రామికరంగంలో అనేక మార్పులు వచ్చాయి. చట్టంలో సవరణలు తెస్తామన్న కేంద్రం హామీలు మాటలకే పరిమితమవుతున్నాయి. 1948 నాటి కనీస వేతనాలు చట్టంలోని నిబంధనలూ పెద్దగా అమలు కావడం లేదు. కార్మికుల వయస్సు అనుభవాన్ని దృష్టిలో పెటుకొని ఎక్కువ కనీస వేతనం నిర్ణయించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని కార్మిక సంఘాలు ఎన్నో ఏళ్ళుగా మొత్తుకొంటున్నాయి. అది పరిశీలనకు నోచుకోవడం లేదు. గ్రాట్యూటీ చెల్లింపుల చట్టం (1972) ప్రకారం వ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు వారి ఒక ఏడాది సర్వీసు కాలానికి 15 రోజుల చొప్పున గ్రాట్యూటీ చెల్లించాల్సి ఉంది. దీన్ని 30 రోజులకు పెంచాలని డిమాండు ఉంది కానీ, ప్రభుత్వం వాటిపట్ల తగు ఆసక్తి చూపడం లేదు. బాలకార్మికులు, వెట్టిచాకిరి వ్యవస్థలను నిర్మూలించాలన్న సంకల్పం ఆచరణలో పడిపోతోంది. బాలకార్మిక వ్యవస్థ నిషేద నియంత్రణ చట్టం (1986) వెట్టిచాకిరి నిషేద చట్టం (1976) ఉన్నప్పటికి అవి కొరగాకుండా పోతున్నాయి. హొటళ్లలో సైకిల్ షాపుల్లో, చాయ్ దుకాణాల్లో ఎక్కడ చూసినా బాల కార్మికులే కనిపిస్తుండటం బాలకార్మిక చట్టాలు ఆచరణలో ఎంతగా నిర్వీర్యమవుతున్నాయో తెలిపేందుకు ప్రత్యేక్ష నిదర్శనలు. కనీస వేతనాల చట్టాన్ని 1957లో తీసుకువచ్చారు. కనీస వేతనం అప్పటికి ఇప్పటికి ఎంత మారాలి ? కార్మికులకు మేలుచేసే ఇలాంటి నిర్ణయాలతో చట్టాలకు తగు సవరణలు చేయాలన్న డిమాండ్లపై సర్కారుది ఎప్పుడూ శీతకన్నే. బోనస్ చెల్లింపు పి.ఎఫ్. గ్రాట్యుటీ చెల్లింపులపై పరిమితి పెంచాలని ఇతర కార్మిక సంక్షేమ పథకాలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పునఃపరిశీలించాలని కోరుతున్నా పాలకవర్గాలు స్పందించడం లేదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ) ఇప్పటివరకు 189 తీర్మానాలు ఎనిమిది అత్యంత ముఖ్యమైన తీర్మానాలను సభ్యదేశాలకు ప్రతిపాదించింది. ఇందులో మనదేశం 43 తీర్మానాలకే ఆమోదముద్ర వేసింది. అతి ముఖ్యమైన తీర్మానాల్లో నాలుగింటికే అంగీకారం తెలిపింది. కార్మిక సంక్షేమం పట్ల కేంద్ర సర్కారు శ్రద్ధ ఏపాటిదో దీన్నిబట్టి స్పష్టమవుతోంది. ఏదో ఒక పని ఉద్యోగంలో ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే క్రొత్తగా ఉద్యోగాల్లోకి ప్రవేశిస్తున్నవారికి భిన్నమైన సమస్యలు సవాళ్లు ఎదురవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి రంగంలో పెనుసంక్షోభం దృష్ట్యా ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగిత ప్రజల ప్రమాదం ఉందని ఐ.ఎల్.ఒ. హెచ్చరిస్తుంది. దీనికి కారణాలు అనేకం కొత్త ఉద్యోగుల సంఖ్య పరిమితంగా ఉంటే తగిన నైపుణ్యాలు లేకపోవడం మరో సమస్య ప్రధానమంత్రి సారధ్యంలోని నైపుణ్యాల అభివృద్ధి మండలి గత సంవత్సరం నాటికి అంటే 2022 నాటికి దేశంలో 50 కోట్ల మందిని ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యంతో తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకుందంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో స్పష్టమవుతోంది. ఇటీవలి కాలంలో మనదేశంలో




గమనించాల్సిన మరొక ముఖ్యాంశం ఉద్యోగాల సంఖ్యలో తగినంతగా వృద్ధి లేకపోవడం ఏటా జి.డి.పి. పెరుగుతోంది. జనసంఖ్యా ఎక్కువవుతోంది. అయినప్పటికీ ఉద్యోగాల్లో పెరుగుదల శూన్యం ఇంతటి సంక్లిష్టమైన పరిస్థితి మరే దేశంలో కనిపించదేమో ? దేశాల మధ్య వాణిజ్య సరిహద్దులు వేగంగా చెరిగిపోతున్న రోజులివి. ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. ఆ ప్రభావం మనదేశ కార్మికశక్తిపైనా ప్రసరిస్తోంది. స్వచ్ఛంద పదవీ విరమణ పథకాలు, కాంట్రాక్టు లేబర్, లేఆఫ్ లు లాభాల్లో లేవంటూ ప్రభుత్వ రంగ సంస్థల మూసివేత - ప్రైవేటీకరణ వంటి విదానాలతో వ్యవస్థీకృత రంగంలోని కార్మికుల సంఖ్య తగ్గిపోతుంది. కార్మికుల్లో సంఘటిత తత్వం మునుపటిలా కనబడటం లేదు. ఒత్తిడి తీసుకురాగల సామర్థ్య వారిలో క్షీణిస్తోంది. కార్మిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్న పరిణామాలివి. ఇటీవలి కాలంలో ఎంతో వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న దేశాల్లో ఒకటిగా మన భారతదేశం నిలుస్తోంది. ఒక్క సేవల రంగం వాటానే అందులో 60 శాతంమేర ఉండటం గుర్తించాల్సిన అంశం. ఈ రంగంలో కార్మికులు సంఘటిత రంగంలోకి రావడం లేదు. అందువల్ల వారికి కార్మిక చట్టాలు వర్తించడం లేదు. ఫలితంగా అసంఘటిత రంగ కార్మికులు శ్రమ దోపిడికి గురువుతున్నారు. పనికి తగ్గ వేతనాలు, భత్యాలు పొందలేకపోతున్నారు. పని పరిస్థితులు సవాలుగా మారుతున్నాయి. తాత్కాలిక, కాంట్రాక్టు ఉద్యోగాలవల్ల కార్మికులకు చట్టపర ప్రయోజనాలు దూరమవుతున్నాయి. ఉద్యోగాల సంఖ్య పెంపొందించేందుకు జీ.డి.పీలో తయారీ రంగం వాటా అధికం చేసేందుకు కేంద్రం కొత్త తయారీ విధానాన్ని తీసుకువచ్చింది. అదే విధంగా ప్రత్యేక ఆర్థిక మండళ్లనూ ప్రోత్సహిస్తోంది. అయితే ఈ రెండూ కార్మిక చట్టాల పరిధిలోకి రావడం లేదని కార్మిక సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. కాంట్రాక్టు లేబర్ చట్టానికి అవసరమైన సవరణలు చేయాలని తద్వారా వారికి సాంఘిక భద్రత కల్పించాలన్న డిమాండుకూ ప్రభుత్వంనుంచి స్పందన లేదు. మహిళలకు తగినన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడం లేదు. కొన్ని దశాబ్ధలుగా మహిళా ఉద్యోగాల సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేకుండా స్థిరంగా ఉంది. దీనికి పరిష్కారాన్ని అన్వేషించాలని గతంలో స్వయంగా ప్రధానమంత్రి ఇటీవల ఒక సదస్సులో సూచిచండం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

### మేక్ ఇన్ ఇండియా, ఎ.పి. స్కిల్ డవలప్మెంట్ పిలుపులు కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి...

ప్రధానమంత్రి నరేంద్రమోది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, స్వదేశ ఉత్పత్తి పెంచాలని మానవ వనరులు ఉపయోగాన్ని పెంచాలని, దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచాలనే నేపంతో కేంద్రంలో మోది, ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కారులు " మీవస్తువులు భారత్ లో ఉత్పత్తి చేసుకోండి, పెట్టబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని "మేక్ ఇన్ ఇండియా, స్కిల్ డవలప్మెంట్ అని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశ, విదేశాలలో తమ తమ ప్రసంగాలతో పెట్టుబడులు ఆకర్షించి పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిశ్రమలు స్థాపించడానికి ఎటువంటి అవరోదాలు లేకుండా సింగిల్ విండోస్ సిస్టమ్ అమలు చేస్తూ విదేశీ పెట్టుబడుదారులకు, స్వదేశీ పెట్టుబడుదారులకు పలు రాయితీలు కల్పిస్తామన్నారు. మోదీ సర్కారు ఒక అడుగు ముందుకు వేసి, 2021-2022 బడ్జెట్ లో కార్పొరేట్ పన్నును తగ్గించింది. సహజవనర్లు, మానవవనర్లు పుష్కలంగా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయికి స్వదేశీ ఉత్పత్తులు లేక అధిక శాతం దిగుమతులపైన ఆధారపడుచున్నామని తీసుకున్న యీ నిర్ణయం, స్వాగదించదగినదైన సంస్కరణల పక్రీయ అమలులో కార్మికుల హక్కులు భంగం కలుగకూడదు. దానికి అనుగుణంగా చట్టాలు సమర్ధవంతంగా అదికారులు అమలు చేయాలి. ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం కార్మిక సంక్షేమ కోసం 1988 కార్మిక సంక్షేమ మండలి, 2007 భవన నిర్మాణ కార్మిక సంస్థ మండలి, 1888 వాణిజ్య సంస్థల చట్టాలు, 1998 ఫ్యాక్టరీ చట్టం, రిజిస్ట్రేషన్ ఆఫ్ సోసైటీ యాక్టు తదితర చట్టాలు ద్వారా కార్మిక సంక్షేమానికే ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తూ దీనిలో భాగంగా వివాహ కానుక, విద్యార్థులకు ఉప కరణలు, చదువుకోడానికి ఆర్థిక సహాయం, దివ్యాంగులకు స్కాలర్ షిప్పులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయం, అంతిమ సంస్కారలకు ఆర్థిక చేయూత నివ్వడం, ప్రమాదవశాత్తు మరణించిన, లేక శాస్వతముగా అంగవైకల్యమైన ధన సహాయం, కార్మిక సంక్షేమ నిధి నుండి సహాయం అందిస్తుంది. నవరత్నాల ద్వారా ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలో ముందుంది. సుమారు 3 కోట్ల 50 లక్షల మంది లబ్దిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుకుంటున్నారు. దీనిలో కార్మిక కుటుంబాలు చాలా ఉన్నాయి. "ఇండియన్ స్టాఫింగ్ ఫెడరేషన్" లెక్కల ప్రకారం భారత్ లో తాత్కాలిక సిబ్బంది నియమకాలు ఏటా 15శాతం నుండి 20 శాతం పెరుగుతున్నాయని, ప్రస్తుతం సంఘటిత రంగంలో 16 లక్షలకు పైబడి కార్మికులు వున్నారని నివేదిక తయారు చేసింది. కాని కార్మిక మండలిలో సభ్యులకు కాని వారికి అసంఘటిత కార్మికులకు ఎటువంటి సంక్షేమ సదుపాయములు లేకపోవడం, కార్మికులకు అన్యాయం జరుగుతుందనే చెప్పాలి. ప్రభుత్వం అసంఘటిత కార్మికులను సంక్షేమ మండలి పరిధిలోకి తీసుకొచ్చి ప్రత్యేక డేటా బేస్ తయారు చేసి వీరి సంక్షేమానికి భాధ్యత వహించాలి. ప్రత్యేక ఆర్థిక మండళ్ళు, స్వదేశీ, విదేశీ పెట్టుబడుల ద్వారా ఏర్పడుతున్న పరిశ్రమల్లో యాజమాన్యం కార్మికులకు ప్రత్యేక భద్రత, రక్షణ కల్పించినప్పుడే "మేక్ ఇన్ ఇండియా" "ఎ.పి స్కిల్ డవలప్మెంట్" స్వప్నం నెరవేరుతుంది. లేకపోతే మరో "బ్రాండ్ ఎక్స్" కంపెనీ ఉదంతం తెరపైకి రావచ్చు. అదే జరుగుతే పారిశ్రామిక ప్రగతికి గండిపడినట్లే.

### శ్రమశక్తే పునాదిలి...

ఏ దేశమైన ఆర్థికంగా సమున్నత స్థానంలో ఉండాలంటే అక్కడ కార్మికుల శ్రమశక్తికి గుర్తింపు ఉండాలి. శ్రమించేవాడు లేనిచోట అభివృద్ధి సాధ్యం కాదన్నది నిర్వివాద ప్రభుత్వం వివిధ సంస్థల యాజమాన్యాలు కార్మికులకు తగిన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే సంపద సృష్టి సాధ్యం, యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అందుబాటులోకి వచ్చినా వాటిని నడిపించే శ్రామికుడు లేనిదే పనికాదు అందుకే. ఒక వస్తువుకు విలువ కల్పించేది కార్మికులేనని కారల్ మార్క్స అన్నాడు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లభించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. కార్మికులు నిరాశ, నిస్పృహల్లో మునిగిపోయివుంటే ఏ దేశమైనా అభివృద్ధి సాధించలేదు. ఆర్థికంగా అగ్రరాజ్యం కావాలని ఉబలాటపడుతున్న మనదేశం ఎంతో కీలకమైన కార్మిక శక్తిని విస్మరించి ముందుకు సాగడం సాధ్యం కాదు. శ్రేయోరాజ్యం తమదని చెప్పుకోవడానికే పరిమితం కాకుండా, శ్రమకు తగ్గ విలువ కల్పించే చర్యలతో కార్మికాభుద్యయానికి తద్వారా దేశాభ్యున్నతికి పాటుపడాలి. తమ సమస్యల విసయంలో కార్మికులు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోరాదు. కార్మికుల అనైక్యతవల్ల సమస్యలు పరిష్కారం కావు. తమ విధుల్ని సక్రమంగా నిర్వర్తిస్తునే న్యాయమైన హక్కుల కోసం ఎలుగెత్తాల్సిందే ఏటా వచ్చే మేడేనాడు మొక్కుబడిగా కాకుండా సంఘటితంగా తమ శక్తిని ప్రదర్శించి పాలకవర్గాలను చైతన్యపరచాలి. తద్వారా తమ ప్రయోజనాలు కాపాడుకోవాలి.